HE ANDHRA PATRIKA - MADRAS.

ఆంధ్రపత్రిక

Reg. No. M. 1118 6 పేజీలు వెల 1

సంపుటం 40. సంచిక 333 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సోమవారము 8-3-1954

ద్వితీయ ప్రణాళికలో 2 వేల మైళ్ల కొత్త రైలుదార్లు : ప్రజాసభలో రైల్వేమంత్రి వివరణ

—5 వ పేజీ

సారథి చిత్రం...
అంతా మనవాళ్లే!
ప్రఖ్యాతి చెందిన ఈ తెలుగు చిత్రాన్ని
మద్రాసులో వెల్లింగ్‌టన్ & క్రౌన్ థియేటర్లలో
నేడే చూడండి.
రోజూ 3 ఆటలు : మ॥ 2-30; సా॥ 6; రా॥ 9-30.

నెల్లూరు కాలేజీలను తిరుపతి విశ్వకళాపరిషత్తులో చేర్చరాదు

ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెట్ ఏకగ్రీవ నిర్ణయం: రాష్ట్రప్రభుత్వానికి అభ్యర్థన

ఈ జిల్లా కళాశాలలను విడదీయాలని కోరడంలో ఉద్దేశం బోధపడడంలేదని తీర్మానం

వాల్తేరు, మార్చి 6: నెల్లూరు కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయంనుంచి విడదీసి, తిరుపతి విశ్వవిద్యాలయానికి కలుపవద్దని, ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెట్‌వారు, రాష్ట్ర ప్రభుత్వానికి ఏకగ్రీవంగా సూచించారు.

"నెల్లూరు కళాశాలలను తిరుపతి విశ్వవిద్యాలయానికి అనుబంధించడం విషయమై ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ అభిప్రాయమును, రాష్ట్రప్రభుత్వంవారు కోరారు. ఈ విషయం చర్చించి తమ అభిప్రాయం తెలిపేందుకు సెనెట్ సభ్యులు వైస్ ఛాన్సలర్ డా॥ వి.ఎస్. కృష్ణారావు అధ్యక్షతన సమావేశమై నెల్లూరు కళాశాలలను ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి విడదీయుటకు గల కారణమేమిటో సెనెట్‌కు బోధపడలేదు. నెల్లూరుకళాశాలలు ఆంధ్రవిశ్వవిద్యాలయానికి అనుబంధమైనవిగానే ఉండాలని సెనెట్ అభిప్రాయపడు తున్నది." అని రాష్ట్రప్రభుత్వానికి సూచిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ తీర్మానాన్ని డా॥ లక్కిరాజు సుబ్బారావుగారు ప్రతిపాదించారు. తీర్మానంపై రెండుగంటల సేపు చర్చజరిగినది.

దేశమంతటా ఒకే పద్ధతిన అమ్మకంపన్ను

భారత వాణిజ్య ఫెడరేషన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 6: ఒకరాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి జరిగే వ్యాపారం అమ్మకంపన్ను నిబంధనల లేడాల మూలంగా దెబ్బ తినకుండ కాపాడేనిమిత్తం, అన్ని రాష్ట్రాలూ అనుసరించదగిన అమ్మకంపన్ను చట్టము ఒకటి దాను కేంద్రప్రభుత్వం తయారుచేయాలని భారతి వాణిజ్య, పారిశ్రామిక సంఘాల ఫెడరేషన్ నేడు తీర్మానించింది. రాష్ట్రాల అమ్మకంపన్ను చటాలు ఒకే పద్ధతిలో ఉండాలని కేంద్రం చేసే సూచనలవల్ల ప్రయోజనం కనిపించటంలేదనీ, అవసర పదార్థాల చట్ట నియమాలనుకూడా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపటంలేదనీ, అందువల్ల అన్ని రాష్ట్రాలకూ ప్రయోజనకరంగా ఉండే ముఖ్యమైన దానొకదానిని కేంద్రం ప్రతిపాదించాలనీ సమావేశం తీర్మానించింది.

అమ్మకంపన్నును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండుకీ చెందిన అంశాల జాబితాలో చేరుస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని కూడా సమావేశం కోరింది.

లేబర్ ట్రిబ్యునల్‌లను కేంద్ర న్యాయశాఖ నియమించినప్పటికీ, ట్రిబ్యునల్‌ల నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించేయాలనీ, పారిశ్రామిక వివాదాలలో తిరిగీ పరిష్కర్తృత్వం ప్రవేశపెట్టడమే దానికి సంబంధించిన విషయాలలో చాలా మార్పులనీ సభ్యులు కొందరు సూచనలు చేశారు.

పాక్ టర్కీ ఒప్పందం! సిరియా వైఖరి

డామస్‌కస్, మార్చి 6: ఇటీవల పాకిస్థాన్ టర్కీలు చేసుకున్న ఒప్పందాన్ని సిరియా ఆమోదించాలని తాను చెప్పినట్టు అమెరికా పత్రికలు ప్రకటించినవార్తలు నిజంకావని సిరియా ప్రధాని సర్దీ ఎల్. అజ్లానీ ఈ వేళ యిక్కడ ప్రకటించారు.

ఈ ఒప్పందమును సూర్తి తాను పత్రికాప్రతినిధులతో మాట్లాడలేదని ఆయన అన్నారు.

పాక్ అమెరికా సైనిక ఒప్పందం

రంగూన్, మార్చి 6: భారత ఉపసంఘంలో యేదైనా సంక్షోభం జరిగితే దానిఫలితాలు బర్మాలో కనిపిస్తవి గనుక బర్మాపరిస్థితులను జాగ్రత్తగా కనిపెట్టివుండాలని బర్మీస్ భాషాపత్రిక 'ఎకనమికో డెయిలీ' అమెరికా పాకిస్థానుకు చేస్తున్న సైనిక సహాయముపై సంపాదకీయ వ్యాసం వ్రాస్తూ హెచ్చరిస్తున్నది.

'భారతదేశాన్ని తన పలుకుబడి క్రిందికి తీసుకునిరావాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. భారతదేశం కొప్పుకొడుంలేదు. పాకిస్థానుకు సైనిక సహాయంచేసే అమెరికన్ విధానము భారతి ఉపఖండంలో ప్రక్షుభితానికి తప్పక దారితీస్తుంది' అని పత్రిక సంపాదకీయంలో వ్రాసింది.

తూర్పు, పశ్చిమజర్మనీల మధ్య సహకారం

అగ్రరాజ్య చర్చలకు రష్యా నిరాకరణ

బెర్లిన్, మార్చి 6: తూర్పు, పశ్చిమ జర్మనీలమధ్య సమస్యలను చక్కజేయటానికిగాను వాటిలో అగ్రరాజ్యాల ప్రతినిధుల చర్చ జరపాలని పశ్చిమ రాజ్యాల హైకమిషనర్లు చేసిన ప్రతిపాదనను సోవియట్ హైకమిషనర్ సెమెనోవ్ నేడు నిరాకరించారు. ఆ సమస్యలను వభిన్న ప్రాంతాలకు చెందిన జర్మనే కూర్చుని చర్చించుకొనటం మంచిదని ఆయన వుద్ఘాటించారు.

బెర్లిన్ సభలో మాలటోవ్ ప్రతిపాదించినట్లుగా ఉభయ జర్మనీల ప్రతినిధులతో వాణిజ్య, రవాణా, పరిహారాల సమస్యలకు ఒకకమిటీనీ, సాంస్కృతిక సంబంధాల అభివృద్ధికి ఒక కమిటీనీ ఏర్పాటుచేయాలని ఆయన స్పష్టపరిచారు. పశ్చిమ రాజ్యాల సూచన అగ్రరాజ్య ప్రతినిధుల సభకు ఉభయ జర్మనీల నిపుణులను ఆహ్వానించవచ్చునని చెపుతున్నది.

తిరుకొచ్చిలో మంత్రివర్గ నిర్మాణ సమస్య

ప్రస్తుత పరిస్థితులలో తాను ఏర్పాటుచేయలేనని రాజప్రముఖ్‌కు కాంగ్రెస్ నాయకుని వివరణ

త్రివేండ్రం, మార్చి 6: తిరుకొచ్చి శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుడు పి. గోవింద మీనన్ నేటి మధ్యాహ్నం రాజప్రముఖ్‌ను కలుసుకున్నారు. ప్రస్తుతం తమ పార్టీకి ఉన్నబలంతో ఇప్పట్లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగల స్థితిలో తాను లేనని ఆయన రాజప్రముఖ్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది. ఇతర పార్టీలతో ప్రభుత్వాన్ని స్థాపించటానికి రాజప్రముఖ్ ప్రయత్నించవచ్చునని, అది సాధ్యపడకపోతే తిరిగీ తనకు కబురు చేయవచ్చునని ఆయన అన్నట్లుకూడా తెలుస్తున్నది.

మార్చి 22 వ తేదీ సోమవారం నాడు కొత్త శాసనసభ సమావేశం కావాలని రాజప్రముఖ్ నేడు ఆజ్ఞ ఇచ్చారు.

మొత్తం 59 మంది సభ్యులతో ఏర్పాటు అవ్వవలసిన ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు పట్టంతాణుపిళ్లైగారు తమ నాయకుడు అని రాజప్రముఖ్‌కు తెలియజేయటంకూడా జరిగింది.

ఆంగ్లో ఇండియన్ ప్రతినిధి నామినేషన్‌పై విమర్శలు

తిరుకొచ్చి శాసనసభలో ఆంగ్లో ఇండియన్ ప్రతినిధిగా ఎ. ఎ. డి లూయిజ్‌ను రాజప్రముఖ్ నామినేట్ చేశారు. ఈ నామినేషన్‌ను కొత్త మంత్రివర్గం ఏర్పడినమీదట దాని సలహామీదనే చేయాలి. కాని, ముందుగానే రాజప్రముఖ్ యీ పని చేయటం ఆశ్చర్యకరంగా ఉన్నదని కేరళ సోషలిస్టు నాయకుడు మతియ్ మంజూరన్ నేడు ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెసు నాయకులు తిరిగీ అధికారంలోకి రావటానికి అనేక ఎత్తులు వేస్తున్నారనీ, వారి సలహా మీదనే రాజప్రముఖ్ ఈ నియామకం జరిపిఉంటారనీ ఆయన విమర్శించారు.

లూయిజ్ నామినేషన్‌మీద నేడు పార్లమెంటులో కూడా ఒక వివాదాస్పద తీర్మానం ప్రతిపాదించబడ్డది. కాని దానిని స్పీకర్ అనుమతించలేదు. రాజప్రముఖ్ చర్య రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా ఉన్నదని ప్రతిపాదకులు వాదించగా, రాజప్రముఖులకు ఇవ్వబడ్డ స్వయంనిర్ణయాధికారాల వినియోగాన్ని గురించి ప్రశ్నించే అధికారం పార్లమెంటుకు లేదని స్పీకర్ అన్నారు.

(ప్రజాసోషలిస్టులు తిరుకొచ్చిలో యు. ఎఫ్. ఎల్. తో సహకరించటానికన్నా అక్కడి సోషలిస్టులతోనే సహకరిస్తారని రామమనోహర్ లోహియా వెల్లడించిన అభిప్రాయానికి కమ్యూనిస్టు నాయకుడు డాంగే నేడు బొంబాయిలో విమర్శిస్తూ, అటువంటి ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వంకన్నా అభివృద్ధి నిరోధకంగా ఉంటుందని, ఇండియా అమెరికా వైఖరిని ప్రతిఘటిస్తున్నా, ప్రపంచ సోషలిస్టుకూటమి అమెరికానే ముద్దల్ చేస్తున్నదనీ అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 6: కూర్గులో ఒక నారింజ పరిశోధనా కేంద్రం నెలకొల్పే వుద్దేశం వున్నట్లు వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావు దేశముఖ్ ఇవ్వాళ ప్రజాసభలో తెలియచేశారు.

క్రాస్‌పర్డ్ పజిల్స్ నిషేధిస్తామని కట్జూ

న్యూఢిల్లీ, మార్చి 6: క్రాస్‌వర్డు పోటీలను నిషేధించే విషయమును సర్వతోముఖంగా విచారించ ప్రభుత్వంవారు సంకల్పిస్తున్నారనీ వచ్చే సమావేశంలో యిందు విషయమై ఒక బిల్లును ప్రతిపాదించడమో లేక ప్రభుత్వవైఖరి విషయమై ప్రకటన చేయడమో జరుగుతుందని ఈ వేళ భారతి ప్రభుత్వ హోంశాఖ మంత్రి డా॥ కట్జూ కౌన్సిలు ఆఫ్ స్టేట్సు సభలో ప్రకటించారు.

ఇండియన్ పీనల్ కోడ్డు సవరణ ద్వారా క్రాస్‌వర్డు పోటీలను నిషేధించడంగురించి ఒక బిల్లును శ్రీ కోటంరాజా రామారావుగారు ప్రతిపాదించారు. మంత్రి హామీయిచ్చిన తరువాత తమ బిల్లును శ్రీ రామారావుగారు ఉపసంహరించుకున్నారు. శ్రీ రామారావుగారి బిల్లు ననుసరించి క్రాస్‌వర్డు పోటీలు జరిపే కార్యాలను నిర్వహించడం నేరమవుతున్నది. ఇటి కార్యాలయాలను నడిపేవారికి ఒక సంవత్సరము కైదులేక జరిమానాలేక రెండుపథకాలు విధింపవుతుంది.

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ రామారావుగారు ఇలా అన్నారు. ఈక్రాస్‌వర్డు పోటీలు జరిపే దురాచారాన్ని నిషేధించడానికి యావద్భారతశాసనం అవసరము. ఈ పోటీలను ఒకరాష్ట్రంలో నిషేధిస్తే వాటిని నిర్వహించేవారు మరొకరాష్ట్రంలో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఒక రాష్ట్రానికి అవర్జదాయకమైనది మరొక రాష్ట్రానికి మురిపించవచ్చుకుంటుంది? [illegible] ప్రచారాన్ని [illegible] పెట్టబడినదాన్ని [illegible] క్రాస్‌వర్డు పోటీలను ఉపయోగించుకొంటున్నారు. చిన్న పత్రికలు స్వతంత్ర పత్రికలు పట్టపడుతున్న దేశంలో పత్రికలకు తలలు పెట్టడం ప్రమాద భరితమని పేరుగా చెప్పడం లేదు. ఈ పెట్టుబడిదార్లు దేశంలో ప్రబలులై ప్రజాస్వామ్యమును నాశనం చేసేస్థితిలో వుంటారు. ధనికుల మాట చెల్లుబడి అవుతుంది. బీదవారి మాట అరణ్యరోదన మవుతుంది.

శ్రీ కె. డి. వైద్య, హెచ్. పి. సాక్సేనాగారలు ప్రతివాదనమును బలపరిచారు.

డా॥ కట్జూ హామీ

ఈ సమస్య పై భారతి ప్రభుత్వం రాష్ట్రీయ ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది. చాలా రాష్ట్రాల నుంచి సమాధానాలు వచ్చాయి. కొద్ది రాష్ట్రాల నుండి మాత్రమే సమాధానాలు రావలసి వున్నది. అవి గూడా రాగానే సమస్యను ప్రభుత్వంవారు సర్వతోముఖంగా విచారిస్తారు. వచ్చే సమావేశంలో ఈ విషయమై ఒక బిల్లును ప్రతిపాదించడమో లేక ప్రభుత్వంవారు తమ వైఖరిని స్పష్టం చేయడమో జరుగుతుంది.

ఇండియన్ పీనల్ కోడ్డులో ఒక కొత్త సూత్రమును ప్రవేశపెట్టినంత మాత్రమున క్రాస్‌వర్డు పోటీలను నిషేధించడం సులభం కాదు. అందువల్ల రాజ్యాంగ సంబంధమైన సమస్యలు కొన్ని ఉత్పన్నము కావచ్చు, ఇంతేగాక కొన్ని రాష్ట్రాలు ఈ పజిల్సు మీద పన్ను విధించాయి. కనుక ఈ విషయంలో రాష్ట్రాలను కలుపుకుని ముందుకు వెళ్లడం వాంఛనీయము.

శ్రీ రామారావుగారు తమ బిల్లును ఉపసంహరించుకున్నారు.

దిశాంక నాణెములు

దశాంక పద్ధతిపై ఆధారపడే నాణెములను చెలామణి చేయాలనికోరే బిల్లును సభవారు నిరాకరించారు.

ఈ ఉద్దేశ్యంతో శ్రీ కిషన్‌చంద్ ప్రతిపాదించిన బిల్లుపై జరిగిన చర్చలో ఆర్థికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ సహాయ్ కల్పించుకుని దశాంక పద్ధతిని ప్రభుత్వంవారు సూత్రప్రాయంగా ఆమోదించారు. [illegible] ఫ్రతిపాదనను నిరాకరించారు. [illegible] దశాంకపద్ధతిపై ఆధారపడే [illegible] ను చెలామణిచేస్తే చాలా [illegible] ఆదాఅవుతుందనీ, దాని [illegible] పెట్టడంలో ఆలస్యం కూడదని [illegible]

[illegible] ప్రతిపాదనను నిరాకరించారు. [illegible] అంకువులపట్ల క్రూర ప్రవర్తనను [illegible] చేసే బిల్లును శ్రీమతి రుక్మిణీఅరండేల్ ఉపసంహరించుకున్నది.

నిరుద్యోగులయిన కార్మికులకుపహాయంచేసే బిల్లును శ్రీ సుందర్యగారు ప్రతిపాదించగోరారు. కాని ఖర్చుతో కూడిన ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి అధ్యక్షుని అనుమతి యింతవరకు లభించకపోవడంవల్లదాన్ని వాయిదావేశారు

దేశసంపదను శీఘ్రంగా వినియోగానికి తేవాలి

పారిశ్రామిక వాణిజ్య ఫెడరేషన్ వార్షికసభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 6: "భారతదేశపు కొత్త పద్ధతులను అత్యంత శీఘ్రకాలంలో వినియోగంలోకి తీసుకుని రావటం అవసరం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఇది మరీ అవసరం" అని భారతి ప్రధాని పండిత నెహ్రూ పేడెక్కడ భారతి పారిశ్రామిక వాణిజ్య ఫెడరేషన్ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

ఉత్పత్తిలో కొత్త మార్గాలను, పద్ధతులను అనుసరించి అభివృద్ధిని శీఘ్రతరం చేయాలని కోరుతూ, నిరుద్యోగ సమస్య విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి, ఉద్యోగాలను ఎక్కువ కల్పించే మార్గాలనే అనుసరించాలని ఆయన ఉద్బోధించారు.

నెహ్రూ ప్రసంగంలో ఇంకా కింద అంశాలు కూడా ఉన్నవి:

"మామూలుగా అయితే, ఇండియా తన అభివృద్ధి లక్ష్యాన్ని నెమ్మదిగా మిగిలిన దేశాలవలె సాధించవచ్చును కాని ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, మనదేశ పరిస్థితులు కూడా మనకు అంతపెద్ద వ్యవధిని ఇచ్చేటు కనిపించదు. మనశక్తి సంపదలను శీఘ్రగతిని వినియోగంలోకి తీసుకుని రాకపోతే, మనల్ని చుట్టుముట్టిన విదేశీయ, స్వదేశీయ ప్రమాదాలు మనకి ముప్పును తీసుకుని రాగలవు.

ప్రస్తుత పరిశ్రమల హీనస్థితి

ఇప్పుడు దేశంలో భారీపరిశ్రమలు పరికొత్త పద్ధతులతో అభివృద్ధి కావాలని ప్రభుత్వం కోరుతున్నది. ప్రస్తుతం మీపారిశ్రామికులు అలవాటు పడిన పద్ధతులకన్నా పరికొత్త పద్ధతుల్ని అనుసరించాలి. ప్రస్తుతం ఎంతో పాత పద్ధతులనీ, ఇష్టానుసారం పాతయంత్రాలనూ పెట్టి పని గడుపుకుని వస్తున్నారు. మీరు కొత్తపద్ధతులు ఏర్పాటంటేనే కూడా తెలియకుండానే వాటిని గురించి మాట్లాడుతూ ఉంటారు. కొద్దికాలంలోనే దేశం అణుశక్తి వినియోగాన్ని ప్రవేశపెట్టి మీ వ్యవహారాలనంతా తలకిందులు చేస్తాను.

నిరుద్యోగ సమస్య

అయితే కొత్తపద్ధతుల్ని ప్రవేశపెట్టేటప్పుడు దానివల్ల నిరుద్యోగ సమస్య పెరుగుతుందన్న అంశాన్ని ముఖ్యంగా గమనించాలి. కొత్తపద్ధతుల వల్ల కొలత్రకపేణా ఎక్కువ ఉద్యోగాలను కల్పించటం సాధ్యం కావచ్చునుకాని, విశేష జనం నిరుద్యోగులై ఆకలితో మాడుతుంటే అంతికాలందాకా ఓపిక పట్టలేము. అందువల్ల పారిశ్రామికులు ఎక్కువ ఉద్యోగాలను కల్పించే పద్ధతుల మీదనే ఎక్కువ శ్రద్ధ చూపాలి.

స్వశక్తిమీదనే ఆధారపడాలి

మనం కోరుతున్న అభివృద్ధి కేవలం తాత్కాలికంగా అంకెల్లో కనిపించే

(2-వ పేజీ చూడుడు)

ఇల్లందు చెరువు మరమ్మతు: ప్రజల ఉత్సాహం

హైద్రాబాద్ కార్మికశాఖ డిప్యూటీ మంత్రి ఎం. ఎస్. రాజలింగంగారి ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 6: ఇల్లందు ప్రజల సేవాదృష్టి సేవాదృష్టి. తెగిపోయిన తమఊరి చెరువు మరమ్మతుకు కాలయాపన జరగడం ఎంతమాత్రమూ ఇష్టంలేక, సంస్థాన కార్మికశాఖ డెప్యూటీ మంత్రి యం. యస్. రాజలింగంగారిని కొనుకూడెదని తొందరపెట్టి, నిశిరాత్రికి నిశిరాత్రి ఆయన చేత ఊరిచెరువు మరమ్మతుకు ప్రారంభోత్సవం జరిపించి, పొంగులువారే ఆ తమ ఉత్సాహానికి ప్రతిఫలంగా ప్రభుత్వంనుంచి పెద్దమొత్తం గ్రాంటు కూడ సంపాదించు కొన్నారు.

ఊరిచెరువు మరమ్మతుకై ఊరివారి దగ్గరే దాదాపు రూ. 80 వేలదాకా వసూలు చేసి పెట్టుకొనియున్న ఆ గ్రామస్థులు (వరంగలు తాలూకా) రాజలింగంగారు ఇటీవల యల్లందు వచ్చినప్పుడు ఆపంగతి వారికి మనవి చేసుకొని, అవసరమైతే ఉచితంగా కాయకష్టం చేస్తామని కూడ చెప్పకున్నారు. మరమ్మతు పరిపూర్తికి ప్రభుత్వం వారి ఆర్థిక సహాయాన్ని కూడ అర్థించారు. తమ కాయికశ్రమ కృషి చేసి చూస్తామని రాజలింగంగారు గ్రామస్థులకు హామీయిచ్చారు.

ఉత్సవోత్సాహంతో ఉన్న గ్రామస్థులు అంతితో ఆయనను వదలిపెట్టలేదు. మరమ్మతుపనికి వెంటనే ప్రారంభోత్సవం జరపాలని తొందరపెట్టారు. వారి ఉత్సాహాన్ని కాదనలేక ఉపమంత్రిగారు సరేనని ఊరుకొట్టారు. జయజయ ధ్వానాలూ, వేదమంత్ర పఠనాలూ నడిరాత్రిమధ్య అర్ధరాత్రికి అర్ధరాత్రి, చెరువు మరమ్మతు పనికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ మరమ్మతు పని పరిపూర్తికి రూ. 45,000 గ్రాంటు ఇవ్వడానికి ప్రభుత్వంవారు నిశ్చయించినట్టు దరిమిలాను ఇప్పుడు అధికారరీత్యా తెలియవచ్చింది.

మద్యనిషేధ సంఘ సిఫార్సులపై అధిష్ఠానవర్గ పరిశీలన: ఉపముఖ్యమంత్రికి ప్రధాని నెహ్రూ లేఖ

కర్నూలు, మార్చి 6: ఆంధ్రప్రభుత్వం నియమించిన మద్యనిషేధ సంఘం సమర్పించిన "రామమూర్తి కమిటీ నివేదిక"ను భారతకాంగ్రెసు కార్యవర్గం ఏప్రిల్ 3, 4 తేదీలలో సమావేశమైనప్పుడు పరిశీలించగలదని కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారికి వ్రాసిన లేఖలో పునరుద్ఘాటించారని తెలుస్తోంది.

రామమూర్తి కమిటీ మద్యనిషేధ చటం సందర్భంలో చేసిన సిఫారసుల విషయంలో ఆంధ్ర శాసనసభ కాంగ్రెసు పక్షంవారు అవలంబించవలసిన విధానాన్ని విశదీకరించ వలసిందిగా కాంగ్రెసు అధ్యక్షునికి ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఒకలేఖ వ్రాశారనేది పాత్రికులకు తెలిసిన విషయమే. రెడ్డిగారి లేఖకు జవహర్‌లాల్ నెహ్రూ సమాధానంగా నెహ్రూ లేఖాంశాలు రహస్యంగా ఉంచబడ్డప్పటికీ, నెహ్రూ ఎటి అభిప్రాయాన్ని ఇవ్వలేదని, కాంగ్రెసు కార్యవర్గ పరిశీలనకు వదిలి పేశారనీ తెలుస్తోంది.

నెహ్రూ దగ్గరనుంచి ఇతమిత్థమైన అభిప్రాయం రావలసి వస్తే, రాబోయే వారంలో మంత్రివర్గం ఒక ఆమోదకరమైన విధానాన్ని నిర్ణయించే అవకాశానికి ఎటి ఆటంకం ఉండబోదనీ, మద్యనిషేధం రద్దుచేయరాదనీ, అయితే కొన్ని సవరింపులు జరగాలనే అంశాలమీద మంత్రివర్గంలో ఏకాభిప్రాయం ఉన్నదనీ అందరికీ ఆమోదకరమైన అవసరమైన సవరింపుల విషయంలో మంత్రివర్గం నిర్ణయించుకోగలప్పుడు, ఏప్రిల్ మొదటి వారం వరకూ సిద్ధయాన్ని వాయిదా వేయవలసిన కారణం ఏమీ ఉండదనీ ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.



కావలెను

6 యిదాలపైని (Instalments) వస్త్రాలు, రేడియోలు వగైరా ఇచ్చు శ్రీ సూర్యా & Co. ఫోర్టుగేటు, రాజమండ్రీవారి రామచంద్రపురం, కాకినాడ వగైరా ఆఫీసులలో అసిస్టెంటు (Clerks) గా నెల 1 కి రు 50/- (Rs 35+15) జీతంమీద S. S. L. C. చదివి రు 500/-దరావత్తు చెల్లించగలవారు మాత్రమే స్వదస్తూతీతో దరఖాస్తు చేసేది.

Sri Surya & Co, Fortgate. Rajahmundry.

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 5/1954

పిటిషనరు:-పాలచర్ల సత్యమ్మ.

రెస్పాండెంటు :- యలమాటి వారయ్య బా॥ రఘుదేవపురం.

చనిపోయిన యలమాటి సత్తిరాజుకు పిటిషనరు కుమార్తె వనియు అతనికి రావలసిన 16-1-51 తేదీని పండుగ ముత్యాలు వ్రాసిన ప్రామిసరీనోటుబాకీ రాబట్టుకొనుటకు వారసత్వపు సర్టిఫికెట్టు యిప్పించుమని దరఖాస్తు చేసినందున పదరు దరఖాస్తు విచారణ నిమిత్తము ది 22-3-1954 తేదీకి వాయిదా వేయబడినది అందుకు ఎవరికైనను ఆక్షేపణ వున్నఎడల ది 22.3-1954 తేదీ వుదయం గం. 11 క్కు వకీలు ద్వారాగాని ఖుద్దునగాని తెలియపర్చుకొనవలెను లేనిఎడల కోర్టువారు పిటిషను విమర్శించి తీర్మానం చేయుదురని తెలియపర్చడమైనది.

కవికొండల శ్రీరామచంద్ర మూర్తి, B. A. B. L.

పిటిషనరు ఎడ్వకేటు.

రాజమండ్రి, ది 27-2-1954.

రాజమండ్రి మునిసిపాలిటీ.

నోటిఫికేషన్

1954-55 సం. వరకు మునిసిపల్ మార్కెట్లు, కొట్టుస్థాండులు, కబేళా వగైరాలలో సుంకము వసూలు చేసికొనుచుకొన్నను, పత్రం భూములు కవులకు చేసికొనుచుకొన్నను రాజమండ్రి మునిసిపల్ కమిషనరుగారి చే 16-3-54 తేదీ సోమవారం ఉదయం 9 గం. ల నుండి పాటలు ముగియు వఱకు అవసరమైన దరిమిలా తేదీలలో కూడ మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము చేయబడును. వేలం పాటవారలు తిరిగిరి విషయములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో ఉదయం 11 గం. ల నుండి సా. 5 గం. ల వరకు తెలిసికొనవచ్చును.

యస్. కృష్ణయ్యచెట్టి, కమీషనరు.

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి. 4-3-54.

దక్షిణ రైల్వే

ఇండియన్ రైల్వేల ఆక్టు IX ఆఫ్ 1890 లోని 55 & 56 సెక్షనుల క్రింది వేలం అమ్మకం నోటీసు.

ఆదోని, గుడ్సుషెడ్ వద్ద ఆదోని. స్టేషన్‌మాస్టరుగారిచే 1954 మార్చి 18 తేది గురువారం ఉ॥ 11 గం॥ లకు ఖహీరంగ వేలములో దిగువ వివరించిన సరకులను విక్రయింపబడునని యీ నోటీసు మూలకముగా ప్రజలకు తెలుపబడినది.

పంపినవారు: పి. పి. జవోలి.

కన్‌సైనీ: స్వంతం.

సరకు వివరము: ఒకవాగన్ కొయ్య తుంటలు.

తూకము: 390 మ. 35 శేర్లు.

సరకులు: రోఖంగా చెల్లించవలెను వేలంపాట కొట్టివేసిన తర్వాత కొన్నవారు యే వేచివిూదగాని రోఖం చెల్లించుటకు లేక, సరకు డెలివరీ తీసికొన నిరాకరించుటకు వీలుపడదు.

డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటు

హిందూ రిలిజియస్ మరియు ఛారిటబుల్ ఎండోమెంట్సు పరిపాలనశాఖ, ఆంధ్ర స్టేటు

(మద్రాసు 14.)

మద్రాసు హిందూ రిలిజియస్ మరియు ఛారిటబుల్ ఎండోమెంట్సు అక్టు 1951 లోని 29 (1) సెక్షను ప్రకారము నోటీసు.

నోటీసుఅప్లికేషన్ నెం. 8/54/34-2-54

పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి గ్రామం, శ్రీ వేగి లింగేశ్వరస్వామి దేవస్థానమునకు చెందిన, చింతలపూడి గ్రామవార్డు నెం. 8, డోర్ నెం.170 గలిగిన పశ్చిమ నెం. 918/1-ఏ లోని 60 చదరపు గజముల స్థలమును అందులోని ఒక పడిపోయిన పెంకుటిల్లు దాని సామానుతోటి విక్రయించుటకు సదరు దేవస్థానం ట్రస్టీలబోర్డు చైర్మెన్‌గారు దరఖాస్తు చేసియున్నారుగాన ఈ విషయములో యెవరికైన ఆక్షేపణలుగాని సలహాలుగాని వున్నయెడల అట్టి సలహాలు లేక ఆక్షేపణలు వ్రాతమూలంగా కమిషనర్ హిందూ రిలిజియస్ & ఛారిటబుల్ ఎండోమెంట్సు, ఆంధ్ర, మద్రాసు-14 వారి ఆఫీసుకు 7-4-1954 తేదీన గాని అంతకు ముందుగాగాని చేరు పట్లు పంపబోరడమైనది.

కమిషనరు.

ఆంధ్రప్రభుత్వ ప్రథమ బడ్జెట్‌పై విమర్శలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, మార్చి 6: అర్థికమంత్రి టి. విశ్వనాథంగారు నిన్న ప్రవేశపెట్టిన నూతన ఆంధ్రరాష్ట్ర ప్రథమ పాంచవత్సరిక బడ్జెట్టు ప్రభుత్వ అన్ని శాఖలు తమపనుల నిర్వహణ మామూలుగా కొనసాగటానికి దోహద మిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇదివరకు అర్థసంవత్సరపు బడ్జెట్టు ప్రవేశపెట్టినప్పుడు, రాష్ట్రావసరాలను ప్రస్తుత బడ్జెట్టులో ప్రతిఫలింపటం జరుగుతుందనే భావాన్ని కలిగించటం జరిగింది.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కబరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. మద్రాసు రాష్ట్రంతో ఆస్తి, అప్పుల విభజన కలహం ఇంకా ముగింపుకు రానందున కొంత అవరోధం ఏర్పడుతోంది. నూతన రాష్ట్రం కార్యాలయాలకు కావలసిన పరికరాల దగ్గరనుంచీ వెతుక్కోవలసి వచ్చింది. ఇంజినీరింగు లేబరెటరీ లేనందున, ఇరిగేషన్ ప్రణాళికల ఆలస్యమవుతున్నాయి. ఇక, బడ్జెట్టులో ఏర్పడిన లోటు ధర్తికి నీటి తీరువరేట్లు పెంపకం వంటివి సూచించటం జరిగింది. శాసనసభ నిర్ణయాలు ఎలా ఉంటాయో మంత్రివర్గం వేచి చూడవలసి ఉండటంవల్ల, అభివృద్ధి కుంటు పడుతున్నట్లు ద్యోతక మవుతోంది.

ప్రభుత్వం ప్రారంభించనున్న కొత్త ప్రణాళికల విషయంలో లేదీలను కూడా స్పష్టపరిచి, పన్నుల విధింపుకు పూనుకుంటే ప్రతికూలతకు అంతగా అవకాశం ఉండేదికాదే మానవే భావం కనిపిస్తోంది. డిమాండ్సు చర్చ సందర్భంలో నిర్ణయమైన పనులను ప్రారంభించటంలో ఎట్టి జాప్యంజరగదని ప్రభుత్వ ప్రతినిధులు హామీ ఇవ్వటం మంచిదనీ, ఏడో చేయటానికి ప్రభుత్వం పూనుకోదలిస్తే కొన్ని పొరపాట్లు జరిగినా ఫరవాలేదనీ పెక్కుమంది శాసనసభ్యులు భావిస్తున్నట్లు నమ్మకంగా తెలుస్తోంది.

నిరుద్యోగ నివారణ ప్రతిపాదనలు కావు

ప్రజాసోషలిస్టు పార్టీ శాసనసభ్యుడు కె. వి. ఎస్. పద్మనాభరాజుగారు వ్యాఖ్యానిస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగనివారణకు ఎట్టి ప్రతిపాదనలు గానీ ఏర్పాట్లుగానీ ఈ బడ్జెట్టులో లేవు. బడ్జెట్టు ఎన్నో రీతుల ఆశలను కలిగిస్తోంది. గ్రామీణదృష్టితో వరికి సే గ్రామాల రాకపోకల సౌకర్యాలు, ప్రజారోగ్య సదుపాయాల అభివృద్ధి చెందుతాయనే హామీ కనుపించదు. భూసంస్కరణకంటే ప్రధాన సమస్యలలో ప్రభుత్వ విధానాన్ని స్పష్టీకరించలేదు" అన్నారు.

కొత్త ఏమీలేదు

శాసనసభా కమ్యూనిస్టువాయకుడు టి. నాగిరెడ్డిగారు మాట్లాడుతూ యీ బడ్జెట్టులో కొత్త పన్నులు త్వరలో విధిస్తామనే హామీ మినహాయిస్తే, కొత్తదనమీ లేదు. నానాటికి దిగజారిపోతున్న ప్రజలకొనుగోలు శక్తిని పెంపొందించే ప్రతిపాదన బడ్జెట్టులో లేదు: ప్రతికూలపక్షం పన్నుల విధింపును వ్యతిరేకిస్తుంది" అన్నారు.

నిరాశను కలిగిస్తుంది

కమ్యూనిస్టు శాసనసభ్యుడు పిల్లల మర్రి వెంకటేశ్వర్లుగారు బడ్జెట్టును గురించి వ్యాఖ్యానిస్తూ "ఆంధ్ర ప్రజలకుయీబడ్జెట్టు నిరాశను కలిగిస్తుంది. బంజరుభూముల విషయంలో సైనా ప్రభుత్వ విధానం స్పష్టపరచబడలేదు. భూసంస్కరణల విషయంలో మంత్రివర్గ ఉపసంఘ నియామకం గురించి వివరా, మరేమీ చెప్పలేదు. ఇదివరకు ఎన్నో కమిటీలు నియమించటం జరిగింది. వారిని వేదికలు ఉన్నాయి. మద్యనిషేధం విషయం కూడా శాసనసభాభిప్రాయాన్ని స్వీకరించటానికి ప్రభుత్వం భయపడుతోంది" అన్నారు.

తిరుపతి విశ్వవిద్యాలయాన్ని రెసిడెన్షియల్ చేయటమూ, లేక అఫిలియేటింగుగా ఉంచటమూ అనే విషయంలో కూడా శాసనసభాభిప్రాయాన్ని తీసుకోటానికి భయపడుతోందనీ, తన పథకాన్ని అమలు పరచటానికి ప్రత్యేకఅధికారినినియమించిందనీ, షెడ్యూల్డుజాతుల విషయంలో మలయప్పనిపేదిక ఉన్నదనీ, ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధవహిస్తే, దానిని అమలు జరపటానికి బాధపడవలసినపని లేదన్నారు.

చేనేత పనివారల అభివృద్ధికిగాను నియమించిన చేనేతసంఘంలో అన్ని సంస్థలకు ప్రాతినిధ్యం ఇవ్వబడలేదనీ, హరిజనాభివృద్ధికి 58 వేలు మాత్రమే కేటాయించటం జరిగిందనీ, ఈ పరిస్థితిలో ఎక్కువపన్నుల విధింపుకు ప్రభుత్వం ప్రతిపాదించటాన్ని శాసనసభా ప్రతికూలపక్షంవారు, ఆంధ్ర ప్రజలు ఖచ్చితంగా వ్యతిరేకిస్తారని వెంకటేశ్వర్లుగారు అన్నారు.

మూరిటోరియమ్ ప్రసక్తి లేనేలేదు

వ్యవసాయ సంస్కరణ ప్రసక్తి, మారిటోరియమ్ (అప్పుల చెల్లింపు నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వు) ప్రకటన, రాయలసీమలో విశాఖజిల్లాలో ఇరిగేషన్ ప్రణాళికల మంజూరు ప్రసక్తి, లేకపోవటం రైతాంగానికీ, వ్యవసాయకూలీలకూ నిరాశను కలిగిస్తుందనీ, మద్యనిషేధ రద్దుకూడా నిరాశను కలిగించే అంశాలలో ప్రధానమైందనీ ఆంధ్ర కిసాన్ సభకు చెందిన వై. వి. కృష్ణారావుగారు విమర్శించారు.

పంచవర్ష ప్రణాళికలో చేర్చిన స్కీములు

ఆంధ్రబడ్జెట్‌లో 13 కోట్ల రూ. ల కేటాయింపు

కర్నూలు, మార్చి 6: పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన యీదిగువ స్కీములకు 1954-55 ఆంధ్రప్రభుత్వ బడ్జెట్‌లో, యీ దిగువ మొత్తములు కేటాయించబడినవి.

వ్యవసాయం,	రు.	7869 900
పశువైద్యం, పశుపోషణ	,,	791 600
పాడిపరిశ్రమ పాల సరఫరా	,,	365500
అడవులు	,,	16120
మత్స్యపరిశ్రమ	,,	95000
సహకారం	,,	3,27,900
గ్రామాభివృద్ధిస్కీము	,,	1451000
ఇరిగేషన్	,,	31825900
విద్యుచ్ఛక్తిప్రాజెక్టులు	,,	52407
కుటీరపరిశ్రమలు	,,	31 35000
ఇతరపరిశ్రమలు	,,	10 32600
రవాణాదారులు	,,	3041,400
విద్య	,,	6344 200
వైద్యం	,,	8692400
ప్రజారోగ్యం	,,	4852 800
గృహనిర్మాణం	,,	3240 000
పనుకబడినజాతుల అభివృద్ధికి	,,	5620 200
మొత్తం		12825 4405
సమాజ నికాసప్రణాళిక		350 500
కేంద్రప్రభుత్వ సహాయం లభించె పౌనిక అభివృద్ధిస్కీములకు		147 1200
మొత్తం		1300 80100

హైద్రాబాద్ షెడ్యూల్ జాతి సమాఖ్య రద్దు

కేంద్రసమాఖ్య కార్యదర్శి రాజభోజ్ ప్రకటన

హైదరాబాదు, మార్చి 6: సంస్థాన షెడ్యూల్ జాతి సమాఖ్య మాజీ అధ్యక్షుడు హెచ్. సుబ్బయ్యగారిని సమాఖ్యనుంచి ఇదివరకే తొలగించడమయిందనీ, అందువల్ల ఇప్పుడు వారుగాని, వారి మిత్రులు గాని సంస్థాన సమాఖ్యను రద్దుచేసే ప్రశ్నే లేదనీ అఖిల భారతీ షెడ్యూల్ జాతుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. యస్. రాజభోజ్ గారు ఇవాళ పి. టి. ఐ. విలేఖరితో చెప్పారు.

షెడ్యూల్ జాతి సమాఖ్య శాఖలు సంస్థానంలో 8 భాషా ప్రాంతాలు ప్రతిదానియందూ ఇదివరకే పెలకొల్పబడినట్లుకూడ ఆయన చెప్పారు.

ఆంధ్రలో 8 రోజుల పర్యటన ముగించుకొని రాజభోజ్ గారు ఇవాళ ఇక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారిని కలుసుకొని, సంస్థానంలోని షెడ్యూల్ జాతుల కష్టనిష్ఠూరాలను వారికి ఎరుకపరిచారు. వాటి విషయం హామీతో యోచిస్తామని రావుగారుమాట యిచ్చినట్లు రాజభోజ్ గారు తెలియజేశారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి

పక్షపు నివేదిక

కర్నూలు, మార్చి 7: రాష్ట్రంలో 1954 జనవరి 31 తేదీతో అంతమైన పక్షంలోని ఆహార పరిస్థితిని సమీక్షిస్తూ ప్రభుత్వం ఒకప్రతికా ప్రకటనలో ఇలా వివరించింది:-

విశాఖపట్టణంజిల్లా విజా రాష్ట్రి మంతటా వర్షపాతం లేనేలేదు. కృష్ణా, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోని కొన్ని తాలూకాలలో వినా నీటి సప్లయి బాగానే ఉంది. కర్నూలు పట్టణ ప్రజలకు రు 41 800 లు.

ఏలూరులోని ప్రభుత్వ వైద్యశాలలో అదనపు సిబ్బంది నియామకానికి రు 94000 లు.

రాజమండ్రిలోని విశ్రాంతిపురం క్షయరోగ నివారణ కేంద్రానికి రు 47900 గ్రాంటు.

పుంగనూరు, రాజోలు స్థానిక వైద్యశాలలకుగాను రు 42800 లు. ఆస్పత్రిలోని ఆసుపత్రిలో 12 బెడ్సు ఏర్పరచి. రాష్ట్రీయం చేయటానికి రు 52100 లు.

గుడివాడలోని ఆంధ్ర రాష్ట్ర హోమియోపతి వైద్యకళాశాల వసతి గృహానికి రు 5000 గ్రాంటు.

ప్రజారోగ్యశాఖ క్రింద కొత్త ప్రణాళికలకు రు 318800 లు కేటాయించబడ్డాయి. ఇందులో రు 128200 లు అంటు వ్యాధుల నిరోధక మోబైల్ యూనిట్లకూ, జిల్లా ఆరోగ్య శాఖాధికారులకుగాను రేడియో కొనటానికి కేటాయించబడింది.

ప్రజారోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయంలో ఒక పరిశోధక కేంద్రాన్ని ప్రారంభించటానికి, పరికరాలకూ రు 12000 లు.

అనంతపురం జిల్లాలోని ఎర్రనేల ప్రాంతాలలోని భూసార రక్షణకు రు 258600 లు.

మహానందిలో పశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించటానికి రు 37500 లు. పుంగనూరు పశుసంతతి వృద్ధి ప్రణాళికకు రు 29400 లు కేటాయించబడ్డాయి.

గోదావరి నదిలోయ ప్రాంతంలో బొగ్గుగనుల పరిశీలనకూ, మూడు 'బోర్ వెల్స్' త్రవ్వటానికీ, సిబ్బందీ నియామకానికీ రు 47000 లు.

బారువలోని కొబ్బరి తోడు పరిశ్రమ పాఠశాలకు పక్కా భవనాల నిర్మాణానికి రు 59000 లు.

గాజు పరిశ్రమ శిక్షణ కేంద్రాలను ప్రారంభించటానికి రూ 69700 లు. ఏజెన్సీ ప్రాంతాలలో మరో రెండు మహిళా సంక్షేమ కేంద్రాలను స్థాపించటానికి రు 13500 లు. నీలాచలంలో 'సేవాగృహాన్ని' ప్రారంభించటానికి రు 11600 లు కేటాయించబడ్డాయి.

అనంతపురం యింజనీరింగు కళాశాలకు పక్కా భవనాలు నిర్మించటానికీ, అత్యవసర మరమ్మతులు చేయటానికీ రు. 300000 లు, కాకినాడలోను ఇంజనీరింగుకళాశాలకుఅదనపుభవనాలు కట్టటానికి రు 136000 లు కేటాయించారు.

మూసీనదికి వరదకట్ట నిర్మించటానికి రు 10800 లు కేటాయించారు.

మొత్తం 129 ప్రణాళికలు

1954-55 లో ఆంధ్ర ప్రభుత్వం చేయనున్న కృషి

కర్నూలు, మార్చి 5: 1954-55 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 129 కొత్త ప్రణాళికలను అమలు పరచటానికి ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకుగాను 72.58 లక్షలు రెవెన్యూ పద్దులోనూ, పెట్టుబడి ఖాతానుంచి 7.64 లక్షలు, అప్పులపద్దులో 4.22 లక్షలు చూపించటం జరిగింది. బడ్జెట్టులో పేర్కొన్న కొత్త ప్రణాళికల ద్వారా రు 68000 లు అదనపు రాబడి రాగలదని భావించబడుతోంది.

బడ్జెట్టులో సూచించిన కొన్ని ప్రధానమైన అంశాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి:-

గుంటూరు జిల్లాలోని ఇంకొల్లు, ఫిరంగిపురంలో, చిత్తూరు జిల్లాలోని పల్లిపట్టులో, కృష్ణా జిల్లాలోని బంటుమిల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు తెరవటం.

ప్రభుత్వ ఎలెక్ట్రిసిటీ శాఖకు ఎలెక్ట్రిసిటీ లేబరేటరీని ప్రారంభించటానికి రు 8 లక్షలు.

ఏలూరు సబ్ కోర్టుకు ఒక అడిషనల్ సబార్డినేట్ జడ్జీనీ, నర్సాపురం సబ్ కోర్టుకు తాత్కాలిక అడిషనల్ సబార్డినేట్ జడ్జీనీ, కొవ్వూరుకు తాత్కాలిక అడిషనల్ జిల్లాజడ్జీనీ, ప్రొద్దుటూరు జిల్లా మునిసిఫ్ కోర్టుకు రెండవ అడిషనల్ జిలా మునిసిఫ్‌నూ, గుంటూరుజిల్లా మునిసిఫ్‌కోర్టుకు రెండవ అడిషనల్ జిల్లా మునిసిఫ్‌నీ, గుడివాడ తాత్కాలిక సబ్ కోర్టుకు అడిషనల్ సబార్డినేట్ జడ్జీని నియమించటానికి రు 37600 లు.

బాల నేరస్థుల కోర్టు, రిమాండింగు గృహాన్ని విజయవాడలో కట్టటానికి రు 7800 లు.

విద్యాశాఖకు కొత్త ప్రణాళికలకుగాను రు 1259000 లు కేటాయించబడ్డాయి. ఇందులో రు 9200 భారతి పౌర్కట్సు, గైడ్సుకు గ్రాంటుగా ఇస్తారు. ఎయిడెడ్ గ్రంథాలయాలకు రు 47500 లు.

మురోక బాలుర వసతిగృహాన్ని బాలికల వసతిగృహాన్ని నిర్మించటానికీ, లేబరేటరీ మరింత వృద్ధి చేయటానికీ, జియోఫిజిక్సు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభానికి గాను ఆంధ్ర విశ్వ విద్యాలయానికి రు 346000 లు. విజ్ఞానవస్తు ప్రదర్శన శాఖను ఏర్పరచటానికి రు 8000 లు.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ స్థాపనకు రు 369000 లు.

గుంటూరు వైద్యకళాశాలలో అదనంగా సిబ్బందిని నియమించటానికీ, కావలసిన లేబరేటరీ పరికరాలను కొనటానికి రు 470800 లు.

గ్రామీణ వైద్య సౌకర్యాల ఏర్పాటుకు రు.56900 లు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అదనపు పక్కల నియామకానికి రు 41 800 లు.

ఏలూరులోని ప్రభుత్వ వైద్యశాలలో అదనపు సిబ్బంది నియామకానికి రు 94000 లు.

రాజమండ్రిలోని విశ్రాంతిపురం క్షయరోగ నివారణ కేంద్రానికి రు 47900 గ్రాంటు.

పుంగనూరు, రాజోలు స్థానిక వైద్యశాలలకుగాను రు 42800 లు. ఆస్పత్రిలోని ఆసుపత్రిలో 12 బెడ్సు ఏర్పరచి. రాష్ట్రీయం చేయటానికి రు 52100 లు.

గుడివాడలోని ఆంధ్ర రాష్ట్ర హోమియోపతి వైద్యకళాశాల వసతి గృహానికి రు 5000 గ్రాంటు.

ప్రజారోగ్యశాఖ క్రింద కొత్త ప్రణాళికలకు రు 318800 లు కేటాయించబడ్డాయి. ఇందులో రు 128200 లు అంటు వ్యాధుల నిరోధక మోబైల్ యూనిట్లకూ, జిల్లా ఆరోగ్య శాఖాధికారులకుగాను రేడియో కొనటానికి కేటాయించబడింది.

ప్రజారోగ్యశాఖ డైరెక్టరు కార్యాలయంలో ఒక పరిశోధక కేంద్రాన్ని ప్రారంభించటానికి, పరికరాలకూ రు 12000 లు.

అనంతపురం జిల్లాలోని ఎర్రనేల ప్రాంతాలలోని భూసార రక్షణకు రు 258600 లు.

మహానందిలో పశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించటానికి రు 37500 లు. పుంగనూరు పశుసంతతి వృద్ధి ప్రణాళికకు రు 29400 లు కేటాయించబడ్డాయి.

గోదావరి నదిలోయ ప్రాంతంలో బొగ్గుగనుల పరిశీలనకూ, మూడు 'బోర్ వెల్స్' త్రవ్వటానికీ, సిబ్బందీ నియామకానికీ రు 47000 లు.

బారువలోని కొబ్బరి తోడు పరిశ్రమ పాఠశాలకు పక్కా భవనాల నిర్మాణానికి రు 59000 లు.

గాజు పరిశ్రమ శిక్షణ కేంద్రాలను ప్రారంభించటానికి రూ 69700 లు. ఏజెన్సీ ప్రాంతాలలో మరో రెండు మహిళా సంక్షేమ కేంద్రాలను స్థాపించటానికి రు 13500 లు. నీలాచలంలో 'సేవాగృహాన్ని' ప్రారంభించటానికి రు 11600 లు కేటాయించబడ్డాయి.

అనంతపురం యింజనీరింగు కళాశాలకు పక్కా భవనాలు నిర్మించటానికీ, అత్యవసర మరమ్మతులు చేయటానికి రు. 300000 లు, కాకినాడలోను ఇంజనీరింగుకళాశాలకుఅదనపుభవనాలు కట్టటానికి రు 136000 లు కేటాయించారు.

మూసీనదికి వరదకట్ట నిర్మించటానికి రు 10800 లు కేటాయించారు.

మంత్రి సంజీవయ్యగారు

కర్నూలు, మార్చి 6: ప్లానింగ్ మంత్రి సంజీవయ్యగారు ఆత్మకూరు వస్తారు. మార్చి 14వ తేదీన వెడతారు.

యువకుని గర్భధారణ

విచిత్ర సంఘటన

లాహోర్, మార్చి 5: భవాన్‌పూర్‌లో విక్టోరియా ఆస్పత్రికి 25 ఏండ్ల యువకుడు ప్రసూతి చికిత్సకు వచ్చాడు. ఆ కుర్రవాడు గర్భంధరించాడు.

ఈ కుర్రవాడికి వైద్యులు శస్త్రచికిత్సచేసి, అతని గర్భంలో బాగా ఎదిగిన పిండం తీలతో, చేతులు కాళ్లతో, నోటిలో పళ్లతో, వెన్నుపట్టితో స్థితినిపొందివుండటం కనిపెట్టారు.

ఈ యువకునిపేరు ఉమర్ వడ్డె, అతనిపొట్ట ఆదిలో ఫుట్‌బాల్ బంతిలాగా ఉబ్బింది. ఎడమప్రక్కగా ఉబ్బింది. అతడు ఇది ఏనీకుగుపు అనుకున్నాడు. అప్పుడప్పుడు బాధ కూడా పెడుతూవుండేది. డాక్టర్లు శస్త్రచికిత్స చేయగా, అతనిగర్భంలో ఈ పసిబిడ్డ కనిపించింది. డాక్టర్లు ఏమంటున్నారంటే, ఈ పిండం, ఇతని కవ అని, వయస్సు ఇతని అంతా వుంటుందని అంటున్నారు.

సజీవమైన ఈ కవ జీవకృత్తు, తల్లి గర్భోత్పత్తికాలంలో పిండరూపంలో వున్న ఈ యువకునిలో ప్రవేశించిందని, ఈ 25 సంవత్సరాలకాలంలో అతని గర్భంలోవుండి. ఇట్లా పెరుగుతూవచ్చిందనికూడా డాక్టర్లు చెబుతున్నారు. ప్రపంచంలో శస్త్రచికిత్స అంటూ ప్రారంభిమైనతర్వాత ఇటువంటి కేసుల్లో ఇది రెండోది అని కూడా వీరు భావిస్తున్నారు.

ఈ కవను బయటకు తీసివేద్దామంటే, ఉమర్ వడ్డెస్థితి బాగుండలేదు. పదిపదిహేను రోజులు ఆగితే, అటాశస్త్రం చేసి, ఆ కవను వేరుచేసి తీసివెయ్యవచ్చు, అప్పుడుకూడా ఇది ఎన్నిపాళ్లు జయప్రదం అవుతుందో చెప్పడం కష్టం. ఈలోపల డాక్టర్లు ఇంకా గర్భస్థితుడైవున్న పసివానికి శుశ్రూషచేస్తే, ఆ పండ్రు కలను తొడుగాపేస్తే, అది లావుగా, 10 ఆడుగులపొడుగూ తయారైంది. వచ్చిన వారికి అందరికీ వాన్ని చూపిస్తున్నారు.

ఈ విచిత్రాన్ని చూడానికి జనం తండోపతండాలుగా వస్తున్నారు. ఆస్పత్రి అధికారులు ఈ ప్రేక్షకులకు ఫలానా, ఫలానా టైముల్లో చూపిస్తామని ఏర్పాట్లు చేసి అట్లా ఆ యువకుణ్ణి చూపిస్తున్నారు.

బాలుడుగా మారిన ఆలిఘర్ బాలిక

ఆలిఘర్, మార్చి 6: ముస్లిమ్ విశ్వవిద్యాలయ మహిళా కళాశాలలో ఇంటర్ మీడియట్ తరగతిలో చదువుతున్న 18 ఏండ్ల బాలిక బాలుడుగా మారిపోయినట్లు తెలుస్తున్నది.

'ఇప్పటి ఢిల్లీ ఆదర్శప్రాయం కాదు'

భాగ్యవంతుల భోగవిలాసాలపట్ల నెహ్రూ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, మార్చి 6: ఇప్పటి ఢిల్లీ మిగతా భారతదేశానికి గానీ, మరెవరికి గానీ ఆదర్శప్రాయం కాదని ప్రధాన మంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ అన్నారు.

నెహ్రూ ఇవ్వాళ భారత వాణిజ్య మండలుల సమాఖ్య వార్షిక సమావేశాన్ని ప్రారంభించారు. తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ ఆయన ఇట్లా అన్నారు: దేశంలో కోటానుకోట్లు ప్రజ కనీసజీవనావసరాలకు గతిలేకుండా అటమటిస్తూ వుంటే కొద్ది మంది తమభోగ్యసంపదలనుచూపుతూ వెలజీచేసుకోవటము ఘోరం. ఇప్పటి ఢిల్లీ మిగతా భారతదేశానికి గానీ, మరెవరికి గానీ ఆదర్శప్రాయం గా లేదు. ఇక్కడ మీరు జరిపే విందులు విలాసాలు, మొదలైనవి చూస్తుంటే, ఈ మాట అంటున్నందుకు క్షమించండి, మహాకోత కలుగుతోంది.

ముఖ్యమంత్రితో గిరిగారి సమావేశం

కర్నూలు, మార్చి 7: కేంద్ర కార్మిక మంత్రి వి. వి. గారు ఇవాళ ఉదయం మదరాసునుంచి ఇక్కడకు రాగానే ముఖ్యమంత్రి టి. ప్రకాశం పంతులు, మంత్రులు కోటారెడ్డి, సంజీవయ్యగార్లను కలుసుకొని మాటలాడారు.

ఇవాళ బాయంకొలం సంజీవరెడ్డి, విశ్వనాథంగార్లతో కలిసి ప్రభుత్వం నిర్మించదలచిన భవనాల స్థలాలను పరిశీలిస్తారు.

రేపు కొంతమంది ప్రతికూల పక్ష నాయకులను కలుస్తామని ఆంధ్రపత్రిక విలేఖరి తెలియజేశారు.

కర్నూలుకు శ్రీ వి. వి. గిరిగారి ప్రయాణం

మద్రాసు, మార్చి 7: భారతి ప్రభుత్వ కార్మికశాఖా మంత్రి వి. వి. గిరిగారు నిన్న రాత్రి మద్రాసునుంచి కర్నూలుకు, ఆంధ్రప్రభుత్వ వ్యవసాయ మంత్రి పి. తిమ్మారెడ్డిగారు ముద్దనూరుకు వెళ్లారు.

తిరుక్కొచ్చిలో ప్రభుత్వ నిర్మాణ వ్యవహారం

జైప్రకాశ్‌నారాయణతో అగర్వాల్ మంతనాలు

గయ, మార్చి 7: కాంగ్రెసుప్రధాన కార్యదర్శి ఎస్. ఎన్. అగర్వాల్ నిన్న ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు జైప్రకాశ్ నారాయణ్‌తో అర్థగంటసేపు సంభాషించారు. వీరు తిరుక్కొచ్చిలో ప్రభుత్వ నిర్మాణ వ్యవహారంగురించే మాట్లాడివుంటారని అనుకొంటున్నారు.

అగర్వాల్ ఇవ్వాళ పత్రికలవారితో మాట్లాడుతూ, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు తిరుక్కొచ్చి వ్యవహారాల ఎట్లా నడుస్తాయో చేచి చూడటానికే నిశ్చయించిందనీ, సిద్ధాంతి సాపత్యం ఎంతమాత్రం లేని కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోరాదనే తీవ్ర విధానాన్నే ప్ర. సో. పా. అనుసరిస్తుందని తాము ఆశిస్తున్నామనీ, ఆ పార్టీ ఏమి నిర్ణయించబోతోందో తెలుసు తెలియదని అన్నారు. ఏమైనప్పటికీ, ప్రజాస్వామ్య విధానాలు, శాంతియుత పద్ధతులలో విశ్వాసంగల ఏపార్టీకూడా దౌర్జన్య, నిరంకుశ పద్ధతులకు పనికి వస్తుందని బాహాటంగా చెప్పకొనే పార్టీతో ఎట్టి పరిస్థితులలోనూ పొత్తు పెట్టుకో జాలదన్నారు.

మద్రాసులో రేపు 10-వ జరగబోయే ప్ర. సో. పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశానికి జైప్రకాశ్ నారాయణ్ హాజరు కారని తెలిసింది.

అశోక్ మెహతా చర్చలు

ట్రివాండ్రం, మార్చి 5: పి ఎస్. పి. కార్యదర్శి శ్రీ అశోక్ మెహతా ఈవేళ స్థానిక పి, ఎస్. పి శాసనసభా పక్ష కార్యనిర్వాహక వర్గ సభ్యులను కలుసుకొని, కేరళంలో మంత్రివర్గనిర్మాణ సందర్భమున పార్టీ అవలంబించాల్సిన వైఖరినిగూర్చి చర్చించారు. కేరళ పి. ఎస్. పి. నాయకుడు శ్రీ పట్టం తానుపిల్లై గూడా చర్చలో పాల్గొన్నారు.

మంత్రివర్గ నిర్మాణంలో స్థానిక పి. ఎస్. పి. అవలంబించదగిన వైఖరిని పార్టీ జాతీయ కార్యవర్గం మాత్రమే నిర్ణయించ వీలవుతుందని చర్చల అనంతరం అశోక్ మెహతా తెలిపారు.

పార్టీ జాతీయ కార్యనిర్వాహకవర్గ నిర్ణయానికి పూర్వమే రామపక్షాలతో కూడిన మంత్రివర్గ నిర్మాణానికి అనుకూలంగా స్థానిక పి. ఎస్. పి. నిర్ణయించివుటయితే యేమవుతుందని అడిగగా స్థానిక పి. ఎస్. పి. అందుకు బాధ్యత వహించాలనీ, దానివల్ల కలిగే ఫలితాలనుకూడా వారు అనుభవించాల్సి వుంటుందని మెహతాగారు స

రాష్ట్రమంతటా చేనేత సప్తాహోత్సవాలు ప్రారంభం

సహకార విక్రయశాలలద్వారా అమ్మే చేనేతవస్త్రంపై అమ్మకంపన్ను రద్దు

విజయవాడ ప్రారంభోత్సవ సభలో మంత్రి పట్టాభిరామారావుగారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, మార్చి 7: "కేవలం చేనేతవస్త్రాల విక్రయానికి మాత్రమే యేర్పడిన డిపోల ద్వారా అమ్మే చేనేతవస్త్రాలపై అమ్మకంపన్ను రద్దుచేయుటకు ఆంధ్రప్రభుత్వం నిశ్చయించింది" అని ఆంధ్రరాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘంవారి అధ్వర్యాన ఇక్కడ నేటి ఉదయం ఈ సప్తాహ మహోత్సవం ప్రారంభమైంది. మంత్రి పట్టాభిరామారావుగారు ఇక్కడ ఉత్సవానికి ప్రారంభోత్సవం జరిపి, గుంటూరు, చీరాలలకు వెళ్ళి అక్కడికూడా ఇదేమాదిరి ఉత్సవాలలో పాల్గొన్నారు. చీరాలలో ఉత్సవం రాష్ట్రచేనేత కాంగ్రెస్ యాజమాన్యాన నేటి సాయంకాలం జరిగింది. మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం అధ్వర్యాన జరుపబడు చేనేత సప్తాహమునకు, శ్రీ పట్టాభిరామారావుగారు ప్రారంభోత్సవం చేస్తూ ప్రస్తుతం చేనేతవస్త్రాలపై అమ్మకంపన్ను, ఒకసారిమాత్రమే రూ 1-కి 1½ దమ్మిడి చొ॥ న విధం పడుతున్నది. మిల్లువస్త్రాలపై, రూ 1 కి 0-0-9 చొ॥ న పదరు వస్త్రాలు ఎన్ని పర్యాయములు అమ్మకంజరిగితే అన్ని పర్యాయములు అనగా వస్త్రాలు చేతులు మారినపుడల్లా అమ్మకంపన్ను విధింపబడుతున్నది. అంటే, మిల్లువస్త్రాలు నిమిషయ దాటుడికి చేతులోగా, ముత్తంమీద రూ 1 కి 0-2-0 చొ॥ న అమ్మకంపన్ను తీసుకుంటుంది" అని చెప్పారు.

చేనేతపరిశ్రమ రక్షణకు ప్రభుత్వం సర్వవిధాల ప్రయత్నిస్తుందని, ప్రజలుగూడా తమ అవసరాలన్నింటికీ చేనేతవస్త్రాలనుకొని, చేనేతపరిశ్రమను ప్రోత్సహించాలని మంత్రి గారు విజ్ఞప్తిచేశారు.

"మనదేశంలో వ్యవసాయం తరువాత అంతా పెద్దది, ప్రాచీనమైనది చేనేత పరిశ్రమ. విదేశీపరిపాలనలోనూ రెండవ ప్రపంచ యుద్ధంయూలంగానూ యీపరిశ్రమ చాలా దెబ్బతిన్నది. ఆంధ్రదేశంలో ఇంతే గొప్ప పరిశ్రమ ఉన్నందుకు ఆంధ్రులు నిజంగా గర్వపడాలి. చేనేతపరిశ్రమను, ఉద్ధరించి తగు రక్షణ యిచ్చి అభివృద్ధిలోకి తెచ్చుటకు ఆంధ్ర ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుంది. అయితే ప్రభుత్వం చేసేకృషి మాత్రమే చాలదు. ప్రజలుగూడా తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించాలి. చేనేత పరిశ్రమ సహాయ విధిని సక్రమంగా వినియోగించడానికి ప్రభుత్వం 14 మార్గాలను నిర్ణయించింది. చేనేత పారిశ్రామికులందరినీ సహకార సంఘం లోచేర్చి, వారికి అవసరమైన మూలధనం యివ్వడం, చేనేతవస్త్రాల విక్రయానికి తగు సదుపాయాలు కల్పించడం, చేనేత నమూనాలు, డిజైన్లు వగైరాలలో పరిశోధనలు జరిపించడం, ఇప్పటికన్నా మంచి మగ్గాలను కనిపెట్టి తయారుచేయించడం, సంచార శిక్షకుల ద్వారా ప్రజలలో చేనేత పట్ల ఆదరాభిమానాలు పెంపొందించడం యీ 14 మార్గాలలో కొన్ని.

సహకార శాఖ

వీటన్నింటినీ, సహకారశాఖ అమలు జరుపవలసి ఉన్నది. కాని ప్రస్తుతం సహకార శాఖ యంత్రాంగం ఏమీ బాగుండలేదు. మధ్య నిషేధం "తగులడడానికి" యీ సహకార శాఖే కారణమని చెప్పనగలను" అని మంత్రిగారు విమర్శించారు. సహకార శాఖలో ఉన్నవారు ప్రజాక్షేమం కోరి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభిరుచులూ మర్పుగమనించి కాలానుగుణంగా ప్రజలకు అవసరమైన రకాల చేనేతవస్త్రాలను, చేనేత సంఘాలు ఉత్పత్తిచేసి విక్రయించాలని, డిజైన్లు ఎంచడంలో స్త్రీలు నిపుణులు గాబట్టి చేనేత సంఘాలు కొంతమంది స్త్రీలను నియమించి, వస్త్రాల కొనుగోలు ఏజెంట్లుగా, వస్త్రోత్పత్తి కేంద్రాలకు వారిని పంపాలని మంత్రిగారు సూచించారు. భారతదేశంలోమిగతా రాష్ట్రాలన్నింటికంటే ఆంధ్రదేశంలో ఎక్కువమంది చేనేతవారు ఉన్నారు. చేనేత పరిశ్రమకు పాధ్యమైనంతే ఎక్కువ సహాయపడ్డారనే ప్రతిష్ఠ ఆంధ్రులు సంపాదించుకోవాలి" అని మంత్రి పట్టాభిరామారావుగారు విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు రాష్ట్ర చేనేత సహకార సంఘాధ్యక్షుడు శ్రీ డి. రమాకాంతరావుగారు అధ్యక్షతవహించారు.

విశాలాంధ్ర మహాప్రభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రసంగిస్తూ, ద్వితీయ పంచవర్షప్రణాళికలో కేంద్రప్రభుత్వం చేనేత తిదితర కుటీరపరిశ్రమల అభివృద్ధికి తగు అవకాశం కల్పించాలని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పగడకోటయ్య ఎం ఎల్. గారు ప్రసంగిస్తూ, రంగు చీరలు, అందుధోవతుల ఉత్పత్తిచేసి తపశ్రమకు కేటాయించాలని, దేశమంతటా చేనేతపారిశ్రామికులు ఏకగ్రీవంగా అందోళనచేస్తున్నారని, యీ అందోళనలోని న్యాయాన్యాయాలను గుర్తించి, కేంద్రరాష్ట్రప్రభుత్వాలు చేనేతవారి కోర్కెలను అంగీకరించగలవని ఆశిస్తున్నానని అన్నారు.

ప్రజలు తమ అవసరాలన్నింటికీ చేనేతవస్త్రాలే కొనాలని శ్రీకోట అయ్యగారు విజ్ఞప్తిచేశారు.

చేనేతవస్త్రాలు కొనవలసిందిగా ప్రజలను బోధించే కరపత్రాలను పంచిపెడుతూ, చేనేతపారిశ్రామికులు యీ ప్రాంతీయకాలం పట్టణంలోని ముఖ్యవీధులలో ఊరేగింపు జరిపారు.

పరిశ్రమల మంత్రి సందేశం

కర్నూలు, మార్చి 6: "ఆంధ్రదేశములో సుమారు మూడులక్షల మగ్గాలు ఉన్నాయి. వీటిమూలముగా వారాపు ఆరులక్షలమంది జీవిస్తున్నారు. కుటీర పరిశ్రమలన్నిటిలోకి చేనేత పరిశ్రమే పెద్దది" అని పరిశ్రమలమంత్రి ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు "చేనేత సప్తాహము" సందర్భంలో అన్నారు.

పరిశ్రమలమంత్రి ఇంకా ఇలా అన్నారు:—

"మన దేశములో ఎక్కువ మందికి వ్యవసాయము జీవనాధారం. వ్యవసాయము తర్వాతి, అంతి ముఖ్యమైనది చేనేత పరిశ్రమ. దేశం మొత్తం మీద అరవై లక్షలమందికి చేనేత పరిశ్రమ జీవనాధారం. ఈ పరిశ్రమకు బాగుగని, ఉక్కుగని, విద్యుచ్ఛక్తి అవసరం లేదు. కాయకష్టం, చాతుర్యం తరగని పెట్టుబడిగా పడుతున్న పరిశ్రమ సాధ్యమైనంత తక్కువఖర్చుతో, బోలెడంతమందికి పనిబాటలు కలిపించి వారి అభివృద్ధికి అగ్రస్థానం ఇవ్వటం కర్తవ్యం కాదా?

చేనేత పనివాని, పనితీరును ఏ మిల్లు బట్టలోనూ కనిపించదు. చేనేతవస్త్రాలు చూడ ముచ్చటగా ఉండి, అందచందాలతో అలరారుతూ ఉంటాయి కొనకపోయినా కొట్టులో చూడ ముచ్చటగా ఉంటాయి. ఇట్టికళా కుతూహలాన్ని మిల్లు బట్ట కలిగించలేదు. ఇక, నేతబట్ట మన్నికకు పెట్టింది పేరు. నూలు తగినంత లేనందునా, ఆర్థికస్థాయి క్షీణదశలో ఉండటంవల్ల, సెలవు దినాలు గనా చేనేత పని వానికి చేతినిండా పనిఉండదు. నూలు రవాణాకు, చేర్పుకు వగైరాలకు మిల్లుకన్నా ఖర్చు ఎక్కువ పెట్టవలసి వస్తోంది. ఆనేక కారణాలవల చేనేత పరిశ్రమ చితికిపోయింది. మన ప్రజాప్రభుత్వాలు ఈ పరిశ్రమకు అనేక విధాలుగ తోడ్పడుతున్నాయి. నూలు సరఫరా విధానంలో అభివృద్ధిని తెచ్చింది. రంగుచీరల తయారీని పూర్తిగా చేనేతపనివారలకే అప్పగించటానికి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించగలిగాము. దోవతుల ఉత్పత్తిని నూటికి 60 పాళ్లువరకే మిల్లులు నిర్వహించవలెనని కేంద్రప్రభుత్వానికి మనప్రభుత్వం సూచన చెప్పింది. సహకార సంఘాలను ఏర్పరచి తద్వారా చేనేతఉత్పత్తి ఖర్చులను తగ్గించి, విక్రయప్రచారం చేసి, ప్రజల్లో చేనేతబట్టపట్ల ఆసక్తిని కలిగించటానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఋణాలు ఇస్తోంది. సుంకాలను తొలగిస్తోంది. నేతవిధానాలను అభివృద్ధిపరచే, నమూనాలను తయారుచేసే ఫాక్టరీలను ఏర్పాటు చేస్తోంది. ఇందువల్ల, పనివారల నైపుణ్యం ఇంకా అభివృద్ధిచెంది సుందరమైన, మనోహరమైన మేలివస్త్రాలు ఉత్పత్తి అవుతాయి. చేనేతపరిశ్రమ ప్రాముఖ్యతను దేశం గుర్తించింది. ఈ పరిశ్రమకు కేవలం ప్రభుత్వసహాయం చాలదు. ప్రజలు ముందుకువచ్చి, హెచ్చుగా తోడ్పడాలి. అవసరమైనప్పుడల్లా చేనేతబట్టను కొని ప్రోత్సహించాలి. కనీసం ఈ వారంలో ప్రతిఒక్కరూ ఒక చీర, దోవతి అయినా కొని ఈ జాతీయ పరిశ్రమకు జాతి జీవితానికి జీవసంబంధమున్నదని నిరూపించాలి. ప్రజలంతా ప్రోత్సహించి ఈ సప్తాహం పదను పెంపొందించాలి."

'చేనేతపనివారు తమకాళ్లపై తాము నిలబడేట్లు చూడడమే మనకర్తవ్యం'

కర్నూలులో ఉత్సవాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ప్రకాశంగారి ఉద్బోధ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, మార్చి 7: "చేనేత పనివారల కడగండ్ల పట్ల భారత ప్రధాని నెహ్రూ సంపూర్ణ సానుభూతిని కలిగి ఉన్నారు. ఆయన సహాయంతోనే ప్రభుత్వం కొంతవరకు సాయపడగలిగింది. కోట్లాది ప్రజానీకానికి ప్రభుత్వం ఒక్కటే సాయపడటం సాధ్యమయేపనికాదు. చేనేత పరిశ్రమను ఆదుకోటానికి ప్రజలు ముందుకువచ్చి, ఆ పరిశ్రమమీద బ్రతికే వారిని వారి కాళ్లమీద నిలబడేటట్లు చూడాలి" అని ముఖ్యమంత్రి టి. ప్రకాశంపంతులుగారు ఇక్కడ ఇవాళ అఖిల భారత చేనేత సప్తాహాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

అఖిలభారత చేనేత సంస్థ అధ్వర్యాన స్థానిక పురపాలక సంఘాన్నతి పాఠశాల ఆవరణలో ఒక బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. ఈ సభకు స్పీకర్ ఎన్. వెంకట్రామయ్యగారు అధ్యక్షతవహించారు. అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ ప్రసాద్, పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శి అనంతరామన్ ప్రభృతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రకాశంగారికి, స్పీకరు ఎన్. వెంకట్రామయ్యగారికి సూ. సోమప్పగారు పూలమాలలు వేశారు.

ప్లానింగ్ శాఖా మంత్రి డి. సంజీవయ్యగారు "సహకార జెండా"ను ఎగురవేశారు.

సోమప్పగారి స్వాగతం

శ్రీ సోమప్పగారు స్వాగతమిస్తూ అఖిలభారత చేనేత సంస్థవారు ఏటేటా మార్చి 7 తేదీ నుంచి 13 వ తేదీ వరకూ చేనేత సప్తాహాన్ని జరపటానికి నిర్ణయించటం సంతోషించదగ్గదని ప్రజలవృద్ధిని ఈ కుటీర పరిశ్రమవైపు కేంద్రీకరించటం అవసరమనీ, మన దేశంలో వ్యవసాయం తర్వాత పెద్ద పరిశ్రమలలో రెండవదనీ అన్నారు. దాదాపు రెండుకోట్లమందికి జీవనాధారంగా ఉన్నదనీ, భారీపరిశ్రమలలోని కార్మికులతో పోల్చి చూస్తే చేనేత పనివారలు పదిరెట్లు ఉంటారనీ, ఇటీవలనే కేంద్రప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందనీ, ఆ సంఘాని వేదికకై ఎదురు చూస్తున్నామనీ, ఈలోగా ప్రజల సహకార, దానభూతులు విరివిగా కావాలనీ సోమప్పగారు అభ్యర్థించారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

శ్రీ టి. ప్రకాశంపంతులుగారు ప్రారంభోపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు:

"చేనేత సప్తాహాన్ని ప్రారంభించటం నాకెంతో ఆనందంగా ఉంది. ఈ పరిశ్రమను బహు కొద్దిమాటలలో వర్ణించటానికి వీలుపడదు. దేశంలో అందరికీ గుడ్డను అందజేసింది. విదేశీయులు పన్నులు విధింపుతో, మిల్లులతో ఈ పరిశ్రమను ఎంతివరకు చంపవీలుంటుందో అంతివరకూ చంపేశారు. ఇంగాండు, ఫ్రాన్సు దేశాలు స్వలాభదృష్టితో చేనేత వస్త్రాల ఎగుమతిని జరగకుండా చేశారు. దానితో విదేశాలకు ఎగుమతులు ఆగిపోయాయి. చేనేత పనివారలు మరెన్నో కష్టనిష్ఠూరాలకు గురి కావలసి వచ్చింది. మన కళ్లముందర చేనేత పారిశ్రామికుడు వృత్తిని కోల్పోవటం చూశాం. అయినా, అతను అజేయుడుగా నే ఉండిపోయాడు. తన వృత్తినే నమ్ముకుని ఉన్నాడు. మనమంతా అతనిని రక్షణను ప్రయత్నిస్తున్నాం."

చేనేతపనివారల సత్యాగ్రహాన్ని గురించి ప్రస్తావిస్తూ వారేమీ దయాధర్మభిక్షాన్ని కోరటంలేదనీ, పనిని చూపమని అడుగుతున్నారనీ, వారికి తగినంతనూలు ఇవ్వటం, నేత సౌకర్యాలు కలుగజేయటం, తయారైన వస్త్రాలకు మార్కెట్లను కలిగించటం రాష్ట్ర, కేంద్రప్రభుత్వం విద్యుక్త ధర్మమనీ ముఖ్యమంత్రి వివరించారు.

ప్రభుత్వ సహాయాన్ని వివరిస్తూ చేనేతపనివారలు ఒకకోటి రూపాయలు కావాలని కోరారనీ, కాని ప్రభుత్వం 20 లక్షలు మాత్రమే ఇవ్వగలిగిందనీ, ప్రభుత్వం కోట్లు, లక్షలు ఇచ్చినా వారి కడగండ్లు పూర్తిగా పోవనీ, ప్రజల సహకార పాను భూతులు పూర్తిగా ఇవ్వాలనీ హెచ్చరించారు.

సోమప్ప, కోటయ్యగార్లు వాళ్లే అభివృద్ధికి కృషిచేస్తున్నారనీ, ఇటీవలనే చేనేతపనివారలు ఒక నూలు మిల్లును ప్రారంభించాకనీ, అది గర్వకారణమనీ ముఖ్యమంత్రిఅన్నారు.

శ్రీ కె. బసవరాజుగారు మాట్లాడుతూ ఈ సప్తాహాన్ని జరపటం ద్వారా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేనేతపనివారలకు సహకారంచేయటానికి నిశ్చయించుకున్నాయనే నేది సంతానంతో పతిమతి మనటం జరుగుతోంది. పగటున ప్రతి ఒక్క చేనేత పనివాడు ముగ్గురిని పోషించవలసివస్తోంది. ఈ విధంగా చూస్తే ఈ పరిశ్రమమీద దేశంలో 14 మిలియన్ల మంది బ్రతుకుతున్నారనేది స్పష్టమవుతుంది. ఎన్ని అవాంతరాలు ఎదుర్కొంటున్నా, ఈ పరిశ్రమ సజీవంగా ఉండి, పెంపొందుతూనే వస్తోంది. వంశపారంపర్యంగా పనిని అభ్యసిస్తూ, గతిలోనూ, వర్తమాన కాలంలోనూ ప్రపంచ ఖ్యాతిని ఆర్జిస్తున్నారు. చేనేత పరిశ్రమ జాతికి పెట్టని కోట.

చేనేత వస్త్రాల ఉత్పత్తి

1988-89 సంవత్సరంలో 1700 మిలియనుల గజాల చేనేతబట్ట ఉత్పత్తి అయింది. ఆ ఏడాదిలో దేశంలో ఖర్చయిన మొత్తం బట్టలో మూడవవంతన్నమాట. ఈమధ్య దాదాపు పాలీస్టర్ 75 లేక 80 కోట్ల రూపాయలు విలువచేసే 1000 మిలియనుగజాలు ఉత్పత్తి జరిగినప్పటికీ, నాలుగవవంతు బట్టను సరఫరా చేస్తోంది. ఈ పరిశ్రమ ద్వారా విదేశీ మారకం ఎంతిగానో దేశానికి లభ్యమవుతోంది. 1949 లో 50 మిలియను గజాల చేనేత గుడ్డ విదేశాలకు ఎగుమతియింది. 1952 లో కొన్ని విదేశాలు అమలు పరచిన బట్టల దిగుమతి నిషేధపు నిబంధన మూలంగా మన ఎగుమతులు తగ్గాయి. 1958 లో క్రమేపీ పెరిగి 62 మిలియను గజాల ఎగుమతి జరిగింది.

చేనేత పనివారల దుస్థితి

మార్కెట్టులో ఏర్పడిన స్తబ్దత, నిలువ బట్టల పోటీ కారణంగా చేనేత పనివారలకు తీరని దెబ్బ తగిలింది. పెక్కుమంది నిరుద్యోగులై భిక్షాటనం చేసుకోవలసి వచ్చింది. ఆ వృత్తినే పట్టుకుని ప్రాకులాడేవారు నెలసరిగా రు 15 నుంచి రు 20 లు సంపాదించటమే గగనమయి పోతోంది. రెండు పూట్ల తిండికే నోచుకోలేదు.

దేశ జనాభాలో 1/30 వ వంతుగల మీరి దుస్థితిని చూస్తూ ఊరుకోలేము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా వారికి సహాయ, సహకారాలను ఇస్తున్నవి. 1958 లో కేంద్రప్రభుత్వం భారీ, చేనేత పరిశ్రమల అభివృద్ధి చట్టాన్ని ప్రవేశపెట్టి, మిల్లుగుడ్డలమీద అదనంగాఎక్సైజుపన్నువిధించింది. ఈ

ఈజిప్టులో రాజ్యాంగ బద్ధపాలన

కైరో, మార్చి 6: దేశంలో రాజ్యాంగబద్ధ పరిపాలనను నెలకొల్పాలని సైనికకుండలి చేసిన నిర్ణయం ఫరూక్‌ను వెళ్లగొట్టడానికి జరిగిన తిరుగుబాటంతే ముఖ్యమైనదని అధ్యక్షుడు జనరల్ నజీబ్ ఇవ్వాళ అన్నారు. కొంచెం ముందూ వెనకాగా ప్రజలు తమ అభీష్టం వెల్లడించే అవకాశం పొందాలన్నారు. ఇటీవల సంఘటనల గురించి పరిపూర్ణ తిరుగుబాటులో ప్రపంచానికి పూర్తిగా తెలియచేస్తామన్నారు.

ప్రధాని నజీర్ గత రాత్రి రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జూన్ జులై నెలలో జరుగుతాయనీ, జులై 23 న పరిషత్ సమావేశం జరుగుతుందనీ అన్నారు.

సూయజ్ కాలువ ప్రాంతం విషయమై బ్రిటన్‌తో సంప్రతింపులు తిరిగి ప్రారంభించటానికి ఈజిప్టు సిద్ధంగా వున్నదన్నారు. విప్లవ మండలి సమావేశాంతరం ఈ ప్రకటన చేశారు. ఈ సమావేశంలో నజీబ్, అలీ మెహర్ కూడా హాజరైనారు.

బంజరు భూముల సాగుకు సహకార కాలనీలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, మార్చి 7: బంజరు తూములు గల ప్రాంతాలలో వ్యవసాయ సహకార కాలనీలను పెంపొందించటానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలియ వచ్చింది. అయితే, ఈ విషయంలో ఇదమిత్థమైన నిర్ణయానికి ప్రభుత్వం ఇంకా రాలేదు. అటువంటి కాలనీల ఏర్పాటు ద్వారా కొంతివరకైనా విద్యాధికులలోని నిరుద్యోగ నివారణకూ, గ్రామాలలోని నిరుపేదలకూ తోడ్పడ వీలుంటుందని భావించ బడుతోంది.

విజయవాడ చైర్మన్ అమెరికా ప్రయాణం

విజయవాడ, మార్చి 6: [illegible] పాలక సంఘాధ్యక్షులు శ్రీ [illegible] దలపతిరావుగారు, అమెరికా [illegible] ఆహ్వానంపై, యీ నెల 24 వ తేదీన బయలుదేరి అమెరికా వెడుతున్నారు. అమెరికాలో వారు మూడు నెలల పాటు పర్యటన చేసివస్తారు. స్వ. వి.

స్వామీ సీతారాం ప్రాయోపవేశం

తెనాలి, మార్చి 7: ఆంధ్రప్రభుత్వం మద్యపాన నిషేధ చట్టాన్ని రద్దు చేయకుండా చేసేందుకుగాను, స్వామీ సీతారాం మొన్న మధ్యాహ్నం వినయాశ్రమంలో ప్రాయోపవేశ దీక్ష ప్రారంభించారు. దీక్షారంభానికి పూర్వం ఆశ్రమంలోనివారితో కలసి భుజించారు.

"ఈ సంఘ సంస్కరణ రద్దు కాకుండా చేయడంకోసం అవసరమైతే నా ప్రాణాలొడ్డియైనా పోరాడ నిశ్చయించుకొన్నానని" స్వామీజీ అన్నారు.

చేనేతపరిశ్రమ ఉప వృత్తులు

రచన: శ్రీ గంజి బాపనయ్య

చేనేత పరిశ్రమ కేవలం ఒక్క నేతకివేరికే సంబంధించినదని, నేతమీద వచ్చే మజూరి వారికే చెందుతుందని, ఈ వృత్తితో యితర వర్గాలకూ సంబంధంలేదని కొందరనుకొంటుంటారు. ఇది చాలా పొరపాటు అభిప్రాయం. చేనేతకు చేయబడుతున్న సహాయంకూడ కేవలం ఆ వృత్తిని ఆధారపడినవారికే అంతా దక్కుతుందనుకోవడం కూడ భ్రమయే. చేనేతపరిశ్రమను రక్షించాలనే ఆందోళన ఒక్క చేనేత పారిశ్రామికుల నుండియే వస్తూవుండటం ఈ భ్రాంతికి ఒక ముఖ్య కారణం కావచ్చు.

ఆంధ్రదేశంలో దాదాపు 80 లక్షల మంది చేనేత పరిశ్రమపై జీవిస్తున్నారు. దీనికి సంబంధించిన ఉపవృత్తులపై వీరి సంఖ్యలో ఎనిమిదవ వంతైనా, అనగా 8 లక్షలమందియైనా జీవిస్తున్నారనటం అతిశయోక్తి కాదు. ప్రధాన వృత్తి నడుస్తున్నప్పుడే ఉపవృత్తిహూడ నడుస్తుంది. వీళ్లు ప్రతి గ్రామంలోనూ వున్నారు.

మగ్గం అనగానే దానిని చేసేవారుంటారుకదా? మగ్గం చేయటం ఒక విశిష్టమైనకళే, అందరు వడ్రంగులు చేయలేరు. దాని కొలతలు, తూకం వగైరాలు బాగా తెలిసి వుండాలి. అసలు ఆ పనితనమే వేరు. ఆంధ్రదేశంలోని వివిధ చేనేత కేంద్రాలలో ప్రత్యేకంగా మగ్గాలు చేసే కుటుంబాలు కొన్ని వున్నాయి. వీరికి ది వంశపారంపర్యావస్తున్న విద్య, వీరు చేసిన మగ్గంలో ఇతరులు చేసిన పని చెయ్యవు. రాట్నాలుకూడ వడ్రంగులు చేసేవే. రాటాలలో 2 రకాలున్నాయి. చిలుపలు పలిచే రాటాలు, కండెలుచుట్టే రాటాలు.

కర్రపని ఇప్పటికి ఆ పని తనం, దానికుపయోగించే కర్రపేరుగా ఉంటాయి. అందుచేతి యీ పరికరాల నిర్మాణం కూడ ఒక విశిష్టతను చేకూర్చుకొన్నది. ప్రత్యేకంగా కొందరు కేవల మీపాడులనే చేసి బ్రతుకుతున్నారు. ఇతర వడ్రంగులే పరిశ్రమలో వీరితో పోటీ చేయలేరు. ఆ పని తనం వారి సొత్తు.

పన్నెలు, అచ్చులు కట్టేవారు వేరే పంగు ముస్లిములే. నూలు నంబరు మార్పుతో పాటు అచ్చు, పన్నెకూడ మారుతాయి. ప్రతి గ్రామంలోను కొన్ని కుటుంబాలే వృత్తిమీద ఆధారపడి ఉన్నాయి. కొన్నిచోట్ల మాత్రం చేనేత కుటుంబాలవారే అచ్చులు కట్టుకోవడం ఉంది.

అచ్చు కర్రలు చెంచులవాళ్ళు చేస్తారు. ముదిరిన వెదురు ఇందుకు అవసరం. కర్రలో ముళ్లుగానీ, వంకర్లుగానీ ఉండరాదు. ఇటీవల తాటిచేవతోకూడ అచ్చుకర్రలు చేస్తున్నారు. ఇది వడ్రంగుల పని. పూర్వం మగ్గాలన్నీ చుట్టుమగ్గాలే. ఇప్పుడిని ఎక్కువగా రోలరు మగ్గాలుగా మారుతున్నై. పడుగు చుట్టటానికి చుట్టుమగ్గాలకు, చుట్టు కర్రలూ గుదుళ్లాకలూ కావాలి. ఇవి కూడ చెంచులవాళ్లు చేసేవే. పడుగులోను నేతలోను వేసే లాకలుకూడ వీళ్లే సృష్టియే. ఇప్పుడిప్పుడు వీటిని మేదరు కూడ చేస్తున్నారు. నేత మెూసకనీ పం 15 గజాలైనా వుంటుంది. సాధారణంగా ఇవి రైతులను ఆశ్రయిస్తుంటాయి.

ఉడుతలు వడ్రంగులుచేసే పని. ఉడుతతో శుమాత్రం చర్మకారులు కర్మ, చెడు ముళ్లు రాగి, లేక, ఇత్తడిలేక ఇనుము తీగతో చేస్తారు. ఇది విశ్వబ్రాహ్మణుల పని. కుంచెలు కట్టేవారు ఎరుకలు. పూచిక వేరుతో కుంచెలు కట్టారు. కుంచెమీద టేకు చేపతో లుకట్టారు. టేకుచెపఅరుదుగా మత్స్యపారిశ్రామికులకు లభిస్తాయి. కడుళ్లు చేసేపని ఎక్కువగా ముసిమలది. కమ్మరు గంటాలుచేస్తారు. పలుసులుకూడ వారుచేసేవి.

పడుగులతో జేవార్లూ, చిలపలు వెంనేవాళ్లూ ఇతరవర్గాలలో చాలా మందివున్నారు. ఇది స్త్రీలపని. ఇతర వర్గాలలో తీరికవుండే స్త్రీలు తమ తీరిక సమయాన్ని ఇందుకుపయోగపెట్టున్నారు. కేవల మీ పనిమీదనే జీవిస్తున్నవేదలుకూడ చాలా మంది వున్నారు. పడుగులు చేసేవారిలో కూడ ఇతర కులాలవారున్నారు. పడుగులు చేయడానికి కొన్ని డోట కొనగంజి ఉపయోగిస్తున్నారు. పాలాలనుండి కొసగడ్డలు త్రివ్వుకొనివచ్చి, అమ్ముకొని కొందరు బ్రతుకుతున్నారు. గడ్డలను ఉడుకపెట్టి, త్రొక్కి, ముద్దలుచేసి పడుగులు చేసేవారికి అమ్ముకొని మరికొందరు జీవిస్తున్నారు.

హాసియా రుమాళ్లనేత కొన్ని ఉపవృత్తులను కల్పిస్తున్నది. ఈ వస్త్రానికి తుమ్మజిగురు వేస్తారు. అడవులలోనుండి కొందరు దీన్ని తెస్తారు. రుమాళ్లు నేసేనూలు పుచ్చులో పూరవేస్తారు. కొన్నిరకాల అడివిచెక్కలు, ఆముదపుబొట్టు బూడిద వగైరాలు కలిపి నీటిలో పూరబెట్టినదే పుచ్చు. రంగులు రసాయనాల రాకవల్ల నీలిరంగు పరిశ్రమ పడిపోయినా ఇప్పటికీ అక్కడక్కడ వుండనేవుంది.

నూలు అద్దకం చేయించుకొనేయజమాని చేనేత పారిశ్రామికుడేయైనా అద్దకం చేసేవారు మాత్రం ఇతరవర్గాల వారే. గుడ్డల అద్దకం చేసేవారూ, అద్దకం అచ్చులు తయారు చేసేవారూ ఇతర వర్గాలకు చెందినవారే. రంగులు వేయటానికి అండాలు కావాలి. వీటిని ఇనుపరేకులతో కమ్మర్లు చేస్తారు. ఇవి చాలా ఖరీదు వుంటాయి. రంగులద్దటానికి మట్టిమండెలు, మనికలు, బానలు కావాలి. వీటిని చేసేవారు కుమ్మరులని పేరే చెప్పనక్కర లేదు.

నేతలో పేటలు రావటానికి డాబీ అనబడే చిన్నకొయ్య యంత్రము ఉపయోగిస్తారు. ఇది మరల వడ్రంగులపనే.

జరీపరిశ్రమ చాలా పెద్దపరిశ్రమ. సూరత్ పరిసర ప్రాంతాలన్నీ ఈ పరిశ్రమపై ఆధారపడి వున్నాయి. ఆంధ్రరాష్ట్రంలో మిగిలిన అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా జరీపేటబట్టలు వగైరా తయారౌతాయి.

పడుకు నూలుపరిశ్రమ సంగతి తెలియనివారుండరు. ప్రధానంగా రైతులకిది ఉపవృత్తిగా వుంటున్నది. ఖద్దరు నేసే మగ్గంఒకటే అడుతున్నదంటే దాని నూలుకొరకు కనీసం 15 రాటాలైనా నిత్యం తిరుగుతున్నాయన్నమాటే. పడుకుపనికి దూదిపట్టటం, ఏకులు చేయటం ఉపవృత్తులు.

వృత్తులసంగతి వదలివేస్తే నూలు, చేనేత వస్త్రోత్పత్తి, వ్యాపారంలో చాలామంది వున్నారు. వీరు ఊరూరా కన్పిస్తారు.

ఈ విషయాలన్నీ పరిశీలించి నప్పుడు చేనేతవృత్తి రక్షణ కేవలం నేతనేసే వారికొరకే కాదనీ, దాని ఉపవృత్తులపై ఆధారపడిన వారికొరకు కూడా పని స్పష్టమవుతుంది.

భారత సేనలకు కావలసిన సైనిక సామగ్రి ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 6: మన సేనలకు కావలసిన సాధన సామగ్రి మన దేశంలోనే ఉత్పత్తి చేసుకోవేందుకొక పంచవర్ష ప్రణాళికను తయారుచేసుకోవాలని హృదయనాథకుంజ్రూ ఇవ్వాళ రాజ్యసభలో సూచించారు. సైనిక శిక్షణ డైరెక్టరు పదవికి భారతీయుని నియమించాలనీ, ఇప్పుడా పదవిలో వున్న వానిపదవీ కాలాన్ని పొడిగించటం ఎంతమాత్రం సమర్థనీయం కాదనీ ఆయన అన్నారు.

రాజ్యసభ ఇవ్వాళ బడ్జెట్‌పై సాధారణ చర్చను కొనసాగించింది. కిషన్‌చంద్ (హైదరాబాదు) తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆర్థిక మంత్రి విధానాలవల్ల నిరుద్యోగ సమస్య మహాప్రళయంగా పరిణమించిటట్లున్నదనీ కనుక ముందే మేలుకొనటం మంచిదనీ అన్నారు. కుంజ్రూ తమ ప్రసంగంలో మన గూడుచారాదళ నిర్వహణ విధానాన్ని అవసరాలకు తగ్గట్టుగా సవరించుకోవాలన్నారు. బొంబాయి కాంగ్రెస్ సభ్యుడు దేవ్ గిరికర్ సురమగ్గాలపై ఆబ్కారీ సుంకంవిధించ రాదనీ, చెప్పులు, పలబుట్టపై కూడా సుంకాలుండరాదనీ అన్నారు. సత్యప్రియ బెనర్జీ ధనికులపై పన్నులు వేయటం మాని కూలికీ గుడ్డకూలేని నిరుపేదలపై మరిన్ని పన్నులు వేయటం పరిపాటైన పద్ధతి కాదన్నారు ఆర్. సి. గుప్త సబ్బు, పక్కలు, చెప్పులపై సుంకాలు పనికి రావన్నారు. ఎన్. చెన్నారెడ్డిగారు (హైదరాబాదు) ప్రసంగించటం ప్రారంభించేసరికి సభ రేపటికి వాయిదా పడింది.

ప్రజాసభలో ఇవ్వాళ 606 కోట్ల పై చిలుకు రూపాయలు సంబంధించిన రైల్వే డిమాండ్లపై చర్చజరిగింది ఒకొక్క సందర్భంలో సభలో 40 మంది సభ్యులుమాత్రమే వుండి కోరం లేకుండాపోగా, సభ్యుల

గుంటూరు గృహనిర్మాణ సహకారసంఘము, పట్టాభిపురం

పట్టాభిపురములో 132 గృహముల నిర్మాణము పూర్తియయి వాటాదార్లందరు ఎవరియిండ్లువారు తీసికొనిరి. ప్రస్తుతము గృహము కావలయునను వితిడి ప్రజలవద్దనుంచి ఎక్కువ అయినందువలన పట్టాభిపురం సమీపములోని 40 యకరములు భూమి యింతకు ముందే ప్రభుత్వమువారు సొసైటీకి సంక్రమింపచేయు నిమిత్తం ఏర్పాట్లు చేసియున్నందువల్ల అదనపట 270 గృహములు అరుదుసమములలో నిర్మించుటకు నిశ్చయించబడినది. గృహములు వలయువారు అలస్యము చేయక పంట నే 20.3.54 తేదీలోగా దరఖాస్తు చేయవలయునని కోరుచున్నాము. పూర్తివివరాలు వలయువారు సంఘమువకు వ్రాసి తెలిసుకొనవచ్చును.

(సం)చావలిసూర్యనారాయణ
అధ్యక్షుడు.

హైదరాబాదు, విజయవాడ & మద్రాసు స్వాగతం



కవిరాజ్ పండిత 'దుర్గాదాతిశేర్వ' వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు ఇండియాలో ముఖ్యపట్నాలకు ప్రతినెల వెళ్లెదరు

సంప్రదింపు ప్రదేశాలు, గంటలు
తాజ్ మహమ్మద్ హోటల్, 33, అప్పుప్పర్దు వీధి, సికిందరాబాదు. ఫోన్ : 7474.
ప్రతినెల 10 మధ్యాహ్నం, 11 తేదీలు
వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీ నగర్, విజయవాడ-2. ఫోన్: 286.
ప్రతినెల 12, 13 తేదీలు.
అంబాసిడర్ హోటల్, 151, మౌంట్ రోడ్డు, మద్రాసు-2. ఫోన్: 86923.
ప్రతినెల 14, 15 తేదీలు.
ఉ॥ 7-30 నుండి మ॥ 12.30 వరకు
సా॥ 4-0 నుండి రా॥ 7-30 వరకు;
వారిని స్వయముగా కలుసుకొని వైద్య సలహాపొందుడు.

కార్యక్రమం తు. చ తప్పకుండుటకై విమానములో ప్రయాణము చేయుదురు.

"నవరత్న కల్ప" వాడండి
రవలు, రత్నములు, ముత్యములు వగైరా తొమ్మిది విలువగల రాళ్లు గలసినది.
గుండె జబ్బులకు | పిచ్చికి
వరమల బంహీనతకు | అతిమూత్రమునకు
ఆకర్ష వ్యాధులకు | మూర్ఛకు
వీర్యవిమలతకు | మొలలు, ఉబ్బు
ఇవి శీఘ్రముగా పోవుటకు వాడండి. అరోగ్యమును పరిపూర్ణదానికి దీని కిదియే పాటి.
గుండె, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, కొట్టాయం, క్విలాన్, ఎర్నాకులం క్యాంచల అడ్రసులకు, ఇతర వివరములకు వ్రాయండి.
The Manager, NAVRATNA KALPA PHARMACY Jullundur City (India)
Grams: 'Navratna' Phone: 401

ఇండో చైనాలో యుద్ధవిరమణకు ఫ్రాన్స్ షరతులు

పార్లమెంటులో ప్రధాని సూచన

పారిస్, మార్చి 5: ఇండో చైనాలో యుద్ధ విరమణ జరగాలంటే లావోస్, కాంబోడియాల నుంచి వీట్మిన్ బలాలు పూర్తిగా ఖాళీచేసి వెళ్లాలని ఫ్రెంచి ప్రధాని లానియల్ నేడు పార్లమెంటులో సూచించారు. ఇండో చైనాలో యుద్ధవిరమణజరగాలని భారతప్రధాని చేసిన విజ్ఞప్తిమీద ఫ్రాన్సు తీసుకొనే చర్యను గురించి జరిగిన చర్చలో ఆయన ఈ సూచన చేశారు.

జెనీవాసభ ప్రారంభమయిన మొదటినుంచీ కూడా కొరియా సమస్యతో పాటు ఇండోచైనా సమస్యకూడా చర్చించబడుతుందనీ, ఈలోపల వీట్మిన్‌లతో ప్రత్యక్ష సంప్రదింపులు జరపటానికి తమ కేమీ అభ్యంతరం లేదనీ, అయితే అవిషయమై తాము ముందుగా చర్చతీసుకొనటం జరగదనీ లానియల్ తెలియజేశారు.

లానియల్ తన ప్రసంగంలో ఈ కింది అంశాలను తెలియజేశారు.

"ప్రధాని నెహ్రూ చూపిన సహృదయత్వానికి మనం చాలా కృతజ్ఞులం. అయితే ఆయన సూచనలో నికరమయిన మధ్యవర్తిత్వ ప్రతిపాదన ఏమీ లేదు. ఇండోచైనా యుద్ధాన్ని గౌరవపూర్వకంగా ముగించే ప్రతి ఒక్క మార్గాన్నీ పరిశీలించటానికి ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నది.

యుద్ధవిరమణ షరతులు

ఇండోచైనాలో యుద్ధవిరమణ కుదరాలంటే ఈ కింది షరతులు అమలు జరగాలి (1) లావోస్, కాంబోడియాలనుంచి వీట్మిన్ సేనలు పూర్తిగా ఖాళీచేసివెళ్లి పోవాలి.

(2) టోంకిన్‌లో ఎర్రనది డెల్టా చుట్టూరా తటస్థ వలయాన్ని పెలకొల్పాలి. డెల్టాలోఉన్న వీట్మిన్ బలాలన్నిటినీ ఈ తటస్థ వలయం వెలుపలకు ఖాళీచేయాలి.

(3) మధ్య వీట్నాంలో ఉన్న వీట్మిన్ బలాలన్నిటిని కొన్ని నిర్దిష్ట స్థానాలకు జేర్చాలి. (4) దక్షిణ వీట్నాంలో ఉన్న వీట్మిన్ సేనలన్నిటినీ ఖాళీచేయటమో లేక నిరాయుధంచేయటమో జరగాలి.

ఇండోచైనాలో శాంతిని పెలకొల్పటానికి ఫ్రాన్స్ ఉపక్షీంచదు. అయితే అక్కడ ఉన్నతన బలాలకూ, మన మిత్రులకూ ప్రమాదం రాకుండా జాగ్రత్త తీసుకోటం అవసరం."

హానోయ్ విమానాశ్రయంపై వీట్మిన్‌ల దాడి

నిన్న తెల్లవారు జామున హానోయ్ నగర పరిసరాల్లో జరిగినపోరాటపు రహస్యం ఈ వేళ బయటపడ్డది. ఇంతవరకూ జరిపిన దాడులన్నిటిలోకీ దుస్సాహసమయిన దాడిని వీట్మిన్ కమాండోలు నిన్న చేశారని తెలియవచ్చింది.

వీట్మిన్ కమాండోలు హానోయ్ నగర సమీపంలో దృఢరక్షణలతో ఉన్న ఫ్రెంచి విమానాశ్రయంమీద నే దాడిచేసి విమానాశ్రయంలోఉన్న విమానాలను ప్లాస్టిక్ బాంబులతో ధ్వంసంచేశారు. పదిరవాణా విమానాలు ధ్వంసమయినవని సైగాన్‌లో ఫ్రెంచి అధికారులు అంగీకరించారు. 280 కోట్ల రూపాయల నష్టంవచ్చినట్లు తెలుస్తున్నది.

జెనీవాసభి జరగబోతుండగా, ఫ్రెంచి పార్లమెంటు ఇండోచైనా సమస్యను చర్చించబోతుండగా, వీట్మిన్ ఇటా దాడులు జరపటంలో ఉద్దేశం ఫ్రెంచి ప్రజలను విభ్రాంతులుగా చేసి రాజీకోసం ఒత్తిడిచేసేట్లు చేయటమేనని భావించబడుతున్నది.

వీట్మిన్ కమాండోలు వచ్చిపడ్డప్పుడు విమానాశ్రయ రక్షక సైన్యం నివ్వెరపోయి, వాళ్లకు లొంగిపోయింది. ఈ ఆకస్మికదాడిలో విమానాశ్రయంలో పనిచేస్తున్న వీట్నాం జాతీయులు వీట్మిన్‌లకు తోడ్పడి ఉంటారని భావించబడుతున్నది. దిన్‌బోన్‌పూ, లువాంగ్ ప్రబాంగ్‌లకువెళ్లే సప్లయిలు దీనిద్వారానే వెళ్ళారు.

దీన్‌బిన్‌పూ దుర్గానికి 3 మైళ్ళు ఉత్తరంగా నిన్న రాత్రి ఫ్రెంచి టాంకులు, ఫిరంగిదళం వీట్మిన్‌లతో పోరాటాలు జరిపినవి.

ఫ్రెంచి యూనియన్‌లో వీట్నాంకి స్వాతంత్ర్యం

ఫ్రెంచి యూనియన్‌లో 'వీట్నాం'కి స్వాతంత్ర్యం ఇచ్చిన తరవాతి, ఇండోచైనాలోని ఫ్రెంచి కమిషనర్ జనరల్ దజాక్ రాజీనామా ఇస్తారని తెలుస్తున్నది.

లావోస్‌కు స్వాతంత్ర్యం ఇవ్వటానికి అంగీకరిస్తూ ఫ్రాన్స్ ఇప్పటికే ఒక ఒప్పందం చేసుకుని ఉన్నది. కాంబోడియా, వీట్నాంలతో ఒప్పందాలు జరగ్గలవని తెలుస్తున్నవి. వీట్నాం ప్రధాని భూలాక్ పారిస్‌లో సంప్రదింపులు జరుపుతున్నారు.

మైసూరు సంస్థాన బడ్జెట్ ప్రతిపాదన: మూడు కోట్లు లోటు

బెంగుళూరు, మార్చి 6: ఇవాళ శాసనసభలో సమర్పింపబడిన మైసూరు బడ్జెటు (1954-55) రూ 309.38 లక్షల లోటు చూపిస్తున్నది.

నూతన సంవత్సరానికి ఆదాయం రూ 2121.4 లక్షలూ, వ్యయం రూ 2480.78 లక్షలూ ఉండేటట్లు అంచనా వేయబడింది.

దాదాపు కోటి రూ రాబడి ఇవ్వగలిగిన కొత్తపన్నుల విధింపునకు యీ బడ్జెటులో ప్రతిపాదనలు చేయబడినవి.

మరొక ఋణం

బెంగుళూరు, మార్చి 6: పంచవర్ష ప్రణాళిక నిమిత్తమై 1954-55 లో ప్రభుత్వం ఇంకొక అభివృద్ధి ఋణం చేయ నుద్దేశిస్తున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి కెంగనుమంతయ్య గారు నేటి శాసనసభి సమావేశంలో వెలడించారు.

విశాఖపట్నం జిల్లాజడ్జి బంగాళా

గవర్నరు వేసవి మకాం

కర్నూలు, మార్చి 6: విశాఖపట్టణంలోని జిల్లాజడ్జి బంగాళాను గవర్నరు వేసవిమకాంగా రూపొందించటానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓ. పుల్లారెడ్డిగారు ఇవ్వాళ ఇక్కడ చెప్పారు.

హంతకునికి మరణశిక్ష

బెంగుళూరు ప్రిన్సిపాల్ హత్య కేసులో సెషన్సుజడ్జి తీర్పు

బెంగుళూరు, మార్చి 6: గత సంవత్సరం పటాళి సేకరం కోజా రాత్రి బిషప్ కాటన్ గర్లుస్ హైస్కూలు ప్రిన్సిపాలు డేటన్‌ను హత్యచేసినందుకు జోసఫ్, జోకర్ అను మారుపేర్లుగల కప్పస్వామికి బెంగుళూరు జిల్లా సెషన్సు జడ్జి మరణశిక్ష విధించారు.

గుంటూరులో సౌకర్య పరిశీలన

12-న విశ్వనాథం పుల్లారెడ్డిగార్ల ప్రయాణం

కర్నూలు, మార్చి 6: ఆర్థికమంత్రి టి. విశ్వనాథం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డి. పుల్లారెడ్డిగారలు ఇదివరకు ప్రకటించిన ప్రకారం ఈనెల 11 వ తేదీన కాక 12 వ తేదీన గుంటూరుకు వెడతారు.

కర్నూలునుంచి 11 వ తేదీన పాయంకాలం బయలుదేరి 12 వ తేదీన గుంటూరులో హైకోర్టు సెలకొల్పటానికి గల వసతులను పరిశీలిస్తారు. విశ్వనాథంగారు 13 వ తేదీకి కర్నూలుకు చేరుకుంటారు. శ్రీ పుల్లారెడ్డిగారు గుంటూరులో కొన్నిరోజులు ఉంటారు.

హరిజనోద్ధరణ నిధికి 10 లక్షలు

ఆంధ్రప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయింపుల వివరాలు

కర్నూలు, మార్చి 6: భారతప్రభుత్వానికి చెందిన మలేరియా వ్యాధి నివారణకేంద్ర డైరెక్టరు అజ్మాయిషీ పర్యవేక్షణలో ఆంధ్రప్రభుత్వం బోధకాలు వ్యాధి నివారణకార్యక్రమాలు అమలుజరపడానికి వచ్చే యేటి బడ్జెట్‌లో 7.9 లక్షల రూపాయలు కేటాయించబడినవి. దేశమంతటా వ్యాధి నివారణకు అమలు జరిగే కార్యక్రమాలలో భాగాలుగా యీ కార్యక్రమాలు ఆంధ్రలో అమలు జరుగుతవి. ఆంధ్ర విశ్వకళా పరిషత్తుకు ఎ.టేటా ఆయ్యేఖర్చులకు ఆంధ్రప్రభుత్వం ఇచ్చేదాగాంటు ఎడాదికిమధ్యలక్షరూపాయలు ఎక్కువ చేయడానికి బడ్జెట్‌లో అవకాశం కలిపించారు.

మద్రాసు, మైసూరు, ఆంధ్ర రాష్ట్రాల ఉమ్మడి అప్పులో ఏ రాష్ట్రం ఎంత చెల్లించవలసినదీ ఇంకా నిర్ణయించబడలేదు. ఆ తుది నిర్ణయానికి లోబడి ఆ ఉమ్మడి అప్పుకుగాను 30 లక్షలరూపాయల "సింకింగ్ ఫండ్" తాత్కాలికంగా బడ్జెట్‌లో యేర్పాటు చేయబడింది.

హరిజన సముద్ధరణ, షెడ్యూల్డు జాతుల సముద్ధరణ కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలనుకుంటున్న ప్రత్యేక నిధికి రెవిన్యూ ఖాతానుంచి పదిలక్షల రూపాయల నిధిని ఏర్పాటు చెయ్యడానికి అవకాశం చూపించబడింది.

నేరస్థజాతుల సముద్ధరణ కార్యక్రమాలకు బడ్జెటులో రెండులక్షల రూపాయలుకేటాయించబడినవి, ఈ కార్యక్రమాలకు అయ్యే ఖర్చుకు భారతప్రభుత్వం పూర్తి గ్రాంటు ఇస్తుంది.

1954-55 బడ్జెట్ అంచనాలలో పెట్టుబడి ఖర్చుల ఖాతాకు మొత్తం 1018 55 లక్షల రూపాయలు. ఈపద్దులో చేర్చబడిన వివి:-

జమీందారులకుపరిహారం. 20 లక్షల రూపాయిలు, ఇరిగేషన్ స్కీములకు 336. 26 లక్షల రూపాయలు, భవనాల నిర్మాణం స్కీములకు 108.58 లక్షల రూపాయలు, విద్యుచ్ఛక్తి సప్లయి ప్రణాళికలకు 524.08 లక్షల రూపాయలు, ఇతర పనులకు 29.93 లక్షల రూపాయలు.

అప్పులూ - అడ్వాన్సుల (నికరం చెల్లింపు మొత్తం 98.32 లక్షల రూపాయలు) ఖాతాలో చేర్చబడిన వివి:-

పురపాలసంఘాలు, డ్రైయినేజి నీళ్ళ సప్లయి సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడానికి 2.84 లక్షల రూపాయిలు, రైతులకు అడ్వాన్సులు ఇవ్వడానికి 93.06 లక్షల రూపాయలు, ప్రత్యేక చట్టాలకింద ఇచ్చే అప్పులు (పరిశ్రమకు ప్రభుత్వంచేసే సహాయం) 2 లక్షల రూపాయలు కేంద్ర భూమి తనఖా బ్యాంకుకు తాత్కాలిక వసతి యేర్పాటు చెయ్యడానికి 85 లక్షల రూపాయలు; చెనేతసహకార సంఘాలకు అప్పులు ఇవ్వడానికి 20 లక్షల రూపాయలు; సహకార సంఘాలకు ఇతర అప్పులు ఇవ్వడానికి 86 లక్షల రూపాయలు; స్థానిక సంస్థలు బడ్జెట్లలోటు పూర్తిచేసుకోవడానికి అడ్వాన్సులు ఇవ్వడానికి 5 లక్షల రూపాయలు; ఇతర పనులకు 955 లక్షల రూపాయలు; మొత్తం 203.50 లక్షల రూపాయలు; ఇందులో కింద తేదీ ఇచ్చిన అప్పులు - అడ్వాన్సుల కింద 105.18 లక్షల రూపాయలు తిరిగి వస్తవి. పోగా 98. 32 లక్షల రూపాయలు వచ్చేయేడు ఖర్చుచేయ వలసి ఉంటుంది.

ఆసియా మేయర్ల మహాసభ

పాల్గొనటానికి కరాచీ మేయర్ నిరాకరణ

కరాచీ, మార్చి 5: ఆసియా మేయర్లమహాసభలో పాల్గొన వలసిందిగా కలకత్తా మేయరు పంపిన ఆహ్వానాన్ని కరాచీ మేయరు నిరాకరించారు. మహాసభను ప్రారంభించటానికి కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్‌ను ఆహ్వానిస్తున్నారు కనుక నే తాము రానిరాకరిస్తున్నామని.

న్యాయబద్ధమైన కార్మిక హక్కులకు ప్రోత్సాహం

వరంగల్లు సభలో డిప్యూటీమంత్రి రాజలింగం

ప్రదేశకాంగ్రెస్ అధ్యక్షుడు రంగారెడ్డిగార్ల హామీ

వరంగల్లు, మార్చి 8: హైదరాబాద్ ప్రదేశకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు, సంస్థాన కార్మిక శాఖ ఉపమంత్రి యం. యస్, రాజలింగంగారు, మొన్న 28 వ తేదీన ఇచటికి వచ్చిన సందర్భంలో వరంగల్లు పౌరుల పక్షమున ఘనమైన స్వాగతం మివ్వబడింది. ఉదయం దేశాయిపేట రోడ్డుకు రాజలింగంగారు ప్రారంభోత్సవం చేసిన పిమ్మట 15 జతల ఎడ్లుకట్టిన రథంలాగా అలంకరింపబడిన బండిలో ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు, ఉపమంత్రిగార్లను నగరంలోని ముఖ్య వీధులవెంట ఒకమైలు పొడవు ఊరేగింపుతో, బహిరంగ సన్మాన సభా స్థలమునకు తీసుకొని వెళ్ళారు. ఊరేగింపు పొడవునా ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షునికీ, ఉపమంత్రికీ పూలమాలలతో ప్రజలు స్వాగతమిచ్చినారు.

లాల్జీ మూవ్ జీ హాలులో, వరంగల్ కేంద్ర లేబర్ యూనియన్ పక్షమున బహిరంగ సన్మానసభి ఏర్పాటుచేయబడింది. ఈ సభికు వెలగందుల వైకుంఠంగారు అధ్యక్షత వహించారు. యూనియన్ కార్యదర్శి శ్రీ యం. యాదగిరిగారు, మరికొన్ని లేబర్ యూనియన్‌లవారు, సన్మానపత్రములు, మెమొరాండములు సమర్పించినారు.

స్వాగత పత్రమునకు సమాధానముగా, కాంగ్రెసూ, కాంగ్రెసుప్రభుత్వమూ కార్మికులకని ప్రత్యేకంగా చేయునదేమీ లేదనీ, భారతరాజ్యాంగం ప్రకారం అందరూ సమానమైన హక్కులు, విధులు కల్గిఉంటారనీ, పేద, ధనిక, విభేదాలు లేకుండా అవసరములను అనుసరించి ప్రజాశ్రేయస్సుకు దోహదం చేయడమే కాంగ్రెసు "శ్రేయోరాజ్య స్థాపన" లక్ష్యమనీ రంగారెడ్డిగారు చెప్పారు.

రాజలింగంగారు సమాధానం చెబుతూ, అరాచక చర్యలకు దిగకుండా తమకుగల న్యాయమైన హక్కులను సాధించుటకు కార్మికులు పూనుకొనినచో ప్రభుత్వం అన్నివిధాలా వారి శ్రేయస్సు కృషిచేస్తూ ఉండగలదనీ, ప్రతిశ్రమికుడు, కార్మికుడు ఏరంగములోనైనా పనిచేయుటకు సిద్ధంగా ఉండవలె నేగాని ప్రత్యేకమైన ఒకే పనికొరకై అంటిపెట్టుకొని ఉండరాదనీ ఉద్బోధించారు. ప్రజాసేవా రంగంలో సక్రమంగా ముందుకు పోవటకు సహకరిస్తూ ఉండవలసినదిగా వారు ప్రజలను అర్థించారు.

పిమ్మట వరంగల్లు కోటలో శ్రీ రంగారెడ్డి రాజలింగంగార్లకు స్వాగతమివ్వబడింది. ఆరెళ్ళ బుచ్చయ్యగారు స్వాగతపత్రాలు సమర్పించారు.

పిమ్మట ఆయుర్వేద వైద్యమండలి వారి సన్మానం జరిగింది.

పాయంకాలం, కొమరెల్లి కాశయ్యగారి తోటలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభియందు నగరంలోని వివిధ వర్తకసంఘాలు, కాకతీయకళా సమితి, తాలూకా కాంగ్రెసుల పక్షమున శ్రీ రంగారెడ్డి, రాజలింగంగార్లకు స్వాగతపత్రాలు సమర్పించబడినవి. ఈ సభకు శ్రీ బి. సత్యనారాయణ రావుగారు అధ్యక్షతవహించారు.

ఈ సభిలో కాంగ్రెసుకమిటీ పక్షమున ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు రు 1116 నిధి సమర్పించబడింది.

రంగారెడ్డిగారు మాట్లాడుతూ, కాంగ్రెసుపట్ల ప్రజలు చూపుతున్న ఈ అనురాగమే సంస్థను అత్యంత సుదృఢం చేయుటలో నన్ను ప్రోత్సహిస్తుం" దన్నారు.

జీవాలయాల నిర్వహణనుగూర్చి మాట్లాడుతూ, యాత్రికులనుండి దాదాపు రు 80,000 న్ను, ప్రభుత్వం నుండి దాదాపు రు 20,000 న్ను పొందుచున్నను భద్రాచలంలోని రామమందిరము రామదాసుగారు కట్టించినప్పుడున్నట్లే ఉందనీ, ఏమాత్రమూ అభివృద్ధి జరగలేదనీ, దాదాపు రు 2,00,000 ఆదాయమున్ని వేములవాడ దేవస్థానంకూడా అలాగే ఉందనీ, ఇవన్నీ దృష్టిలో నుంచుకొని తామొక శాసనమును రాబోవుఅసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టుతున్నామనీ చెప్పారు.

ఈ శాసనంప్రకారం 1/8 వంతు ఆదాయం దేవస్థాన పూజాదికముల నిర్వహణకు, 1/8 వంతు దేవాలయాభివృద్ధికి, 1/8 వంతా యాత్రిక సౌకర్యములకు వచ్చించుట కేర్పాటు చేయబడుతుంది. ఇంకా ఏమైనా సలహాలు అవసరమైన ఇచ్చుటకు జిల్లాకొకరు సభ్యులుగాగల ఒక సలహాసంఘం తాము నియమించనున్నట్లు వారు వెల్లడించారు.

వరంగల్ వర్తకసంఘ పక్షమున మంత్రుల గౌరవార్థం "డిన్నర్" పార్టీ. వర్తక సంఘాధ్యక్షులు శ్రీ కొండూరు బుచ్చిరాజలింగం గారింట్లో ఇవ్వబడింది. 15 తేదీన రాజలింగంగారు వరంగల్లులో "ప్రభుత్వకేంద్ర ప్రాథమిక" పాఠశాలను ప్రారంభించారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఎ. బి. రామమూర్తిమే అయివుండుండనీ నెహ్రూ అన్న దానిపై అట్లాయితే అసలు సైన్యాలు కలిగి వుండటమే అందుకోసం అయినట్లు ఎంచవలసి వుంటుందని జఫుల్లా అన్నారట.

'టర్కీ పాకిస్తాన్లది అన్యోన్యానుబంధం కాదు'

అంకారా, మార్చి 5: టర్కీ పాకిస్తాన్లు చేసుకోబోయేది ఒప్పందమే కాని అన్యోన్యానుబంధం కాదనీ, రెండువరకం దాంట్లో దురాక్రమణకు వ్యతిరేకంగా పరస్పర సహాయ ప్రసక్తి వుంటుందనీ, పాకిస్తాన్‌తో చర్చలలో ఆ ప్రసక్తేమీ లేదని టర్కీ విదేశాంగ కార్యాలయప్రతినిధి అన్నారు.

బర్మా తాటస్థ్యానికి పరోక్ష ప్రమాదం

రంగూన్, మార్చి 5: పాకిస్తానుకు అమెరికా సైనిక సహాయం బర్మా తాటస్థ్య విధానానికి పరోక్ష ప్రమాదమని బర్మా పార్లమెంటులో ఇద్దరు సభ్యులు ఇవ్వాళ విమర్శించారు.

ఇతరదేశ భాషల పట్ల ఔదార్యం అవసరం

హిందీ భాషావర్గానికి అధ్యక్షుని హెచ్చరిక

కాశీ, మార్చి 6: "ఏరాష్ట్ర భాషతోను హిందీకి స్పర్థలేదు. హిందీభాష మాట్లాడేవారు యితర దేశభాషల అభివృద్ధికి తోడ్పడాలి. జాతీయ విషయాలలో హిందీని అంగీకరించి అన్యభాషలు మాట్లాడేవారు యెట్టి ఔదార్యం చూపారో అట్టి ఔదార్యమునే హిందీభాష మాట్లాడేవారు చూపాలి" అని అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ ఈ వేళ యిక్కడ హిందీ మాట్లాడే జనమును హెచ్చరించారు.

అధ్యక్షుడు కాశీనాగరీ ప్రచారిణీ సభి వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ ఈ సభి యితర దేశభాషల పట్ల ప్రదర్శిస్తున్న ఔదార్యమును ప్రశంశించి ఇలా అన్నారు. ఈ సంస్థను నడిపేవారు ఇతర భాషలకు తగిన గౌరవం యిస్తున్నారు. హిందీభాష మాట్లాడేవారు యితర భాషావర్గాల వారిపట్ల ఔదార్యం చూపాలి. ఇతర భాషలకంటే గొప్ప దనడంవల్ల జాతీయభాష అయ్యే అర్హత హిందీకి కలదనే భావమును హిందీ మాట్లాడేవారు తమ ప్రవర్తనలో గాని, ప్రసంగాల్లోగాని యెంతమాత్రమూ సూచించకూడదు."

ప్రముఖ నాయకులు, సారస్వతకోవిదులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పండిత గోవిందవల్లభ పంత్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రవిశంకర్ శుక్లా, డా॥ సంపూర్ణానంద మున్నగువారు సదస్సును అలంకరించారు.

పండిత గోవిందవల్లభపంత్ మాటాడుతూ జాతీయ భాష అవడంవల్ల హిందీకి గౌరవం కలిగింది. ఈ గౌరవంతో పాటు గొప్ప భాధ్యతకూడా దానిపై బడింది. అన్ని కళలను, శాస్త్రాలను విశదంగా తెలపడానికి ఈ భాషను తగిన పాధనంగా చేసే బాధ్యత, ప్రేమద్వారా, ప్రోత్సాహం ద్వారా ఈ భాషను దేశములోని ప్రతి పౌరుడికి నేర్పే బాధ్యత యిప్పుడు హిందిభాష మాటాడే వారిపై పడింది" అని ఉద్బోధించారు.

ఆసామ్‌లో సూనెబావి

గౌహతి, మార్చి 4: ఆసామ్‌లో ఒక కొత్త సూనెబావి రోజుకు 20 వేల గాలన్ల చొప్పున సూనెను ఉత్పత్తి చేస్తున్నది.

ఉత్తర ఆసామ్ నందలి బ్రహ్మపుత్రలోయలో చాలాలోతున రాతిబండలక్రింద ఈ బావిలో మొట్టమొదట సూనె కనిపించింది. ఈ బావిలో సూనెఉత్పత్తి ఫిబ్రవరిలో ప్రారంభమైందని ఆసామ్ ఆయిల్ కంపెనీ డిగ్బాయ్‌నుండి ప్రకటచేసింది.

ఇంతలోతైన భావిని భారతదేశంలో యెక్కడా తివ్వలేదు. ఈ బావిలో రోజుకు 20 వేల గాలన్ల సూనె ఉత్పత్తి అవుతుంది. డిగ్బాయి లో దాన్ని శుద్ధి చేసి, భారతదేశాని కంతటికీ సరఫరాచేస్తారు.

తూర్పు గోదావరి మార్కెటింగు కమిటీకి కొబ్బరి, పొగాకు వర్తకులు

కర్నూలు, మార్చి 5: మద్రాసు వాణిజ్య పంటల చట్టంలోని 37వ నిబంధన ననుసరించి ఏడాదికి తక్కువగానిలైసెన్సులు పొందిన కొబ్బరికాయ, పొగాకు (వాటికి సంబంధించిన వస్తువులు) కొనేవారు, అమ్మేవారు ఈ క్రింద వివరించిన ప్రకారం తూర్పు గోదావరి జిల్లా మార్కెటింగు కమిటీకి సభ్యులను ఎన్నుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

(1) అమలాపురం తాలూకా, (2) రాజోలు, కొత్తపేట తాలూకా (3) రాజమండ్రి కాకినాడ, రామచంద్రపురం తాలూకాలకు (4) భద్రాచలం నూగూరు, చోడవరం, యల్లవరం, తుని, పిఠాపురం, పెద్దాపురం, తాలూకులకు ఒక్కొక్క సభ్యుని చొప్పున ఎన్నుకోవలసి ఉంటుంది.

జాతీయవిస్తరణ కార్యక్రమాలు

కర్నూలు, మార్చి 5: జాతీయవిస్తరణ కార్యక్రమాలకు ఎన్నుకొన్న 27 కేంద్రాలలో ప్రస్తుతానికి అయిదు కేంద్రాలను ప్రభుత్వం వదిలివేసింది.

కేంద్రం 22 కేంద్రాలను ఆమోదించటంవల్ల ఈ నిర్ణయం జరిగింది. కేంద్రము ఏ పిల్లలో అదనపు కేంద్రాలు కేటాయించినప్పుడు, తిరిగి వీటిని చేర్చటం జరుగుతుందని తెలుస్తోంది.

పాక్ - అమెరికా సైనిక ఒప్పందం

ప్రధాని నెహ్రూ ప్రకటనపై మహమ్మదాలీ విమర్శ

ఢాకా, మార్చి 5: అమెరికా సైనిక సహాయ సమస్య కాశ్మీర్ తగాదాపరిష్కారానికి మరో ప్రతిబంధకమని భారత ప్రధాని నెహ్రూ భావించటం శోచనీయమని పాక్ ప్రధాని మహమ్మదాలీ అన్నారు. ఆ విధమైన అభిప్రాయం ఉభయ దేశాలతగాదా పరిష్కారం కారాదనీ, సంబంధాలు మెరుగవరాదనీ అభిలషించేవారినే అలరిస్తుందన్నారు. అమెరికా సైనిక సహాయం గురించీ, కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తు నిర్ణయం గురించీ నెహ్రూ భారతి పార్లమెంటులో చేసిన ప్రకటనలు, జనవాక్య సేకరణ ద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొని ఆరీత్యా ఉభయదేశాల సంబంధాలను మెరుగొనర్చుకోవాలని తాము నెహ్రూ చేస్తున్న ప్రయత్నాలు సెరిపేరకుండా చేయదలిచేవారికి వీలుగా వున్నాయన్నారు.

పాకిస్తానుకు అమెరికా సైనిక సహాయం చేయటంవల్ల వలసరాజ్య ఔద్ధత్యం సంధినిస్తుందని అనటంలో నెహ్రూ ఆసియాదేశాల తిరుగుబాటు మాటలాడుతున్నట్లు కనిపిస్తుంది. మరి ఏ దేశాల తిరుగుబాటు ఎటి అధికారంతో మాటలాడుతున్నారో తెలియదు. ఏ దిట్టా వున్నా పాకిస్తాను విషయంలో మాత్రం ఆయన కౌతుకం అక్కర్లేదు. వ్యవహారాలు చక్కబెట్టకొనే సామర్థ్యం మాకు కొవలసినంతవుంది. మా స్వాతంత్ర్యానికి ఎవరినీ భంగం కలగచేయనియ్యం. పాకిస్తానుకు ఎవరినుంచీభయమక్కరేదనిఆయనన్నారు ఆవిషయం మేము తెల్సుకోవలసినట్టేది. ప్రమాదమున్నదని మాకు తెలుసు. అంగుకనే మా రక్షణలను బలపరచుకోవటం అవసరమని ఎంచాము. అమెరికానుంచి సహాయం స్వీకరించటం ఇందులో ఒక అడుగు. అమెరికానుంచి కోటానుకోట్ల ఆర్థిక సహాయంపొందే నెహ్రూ అమెరికా పాకిస్తానుకు సైనిక సహాయం చేయటంలో పుద్దేశం ఆసియాదేశాలను వలస ఔద్ధత్యానికి లోనుచేయటమే ననటం విడ్డూరం అని ఆయనఅన్నారు.

రణ విముచి సంధి ఉదంతం

తర్వాత మహమ్మదాలీ, రణ విముచి సంధి గురించి నెహ్రూ అన్న మాటల గురించి ఇట్లా అన్నారు: ఈ సంధి చేసుకొందామని మొదటిసారి మూడేండ్ల క్రితం సూచించారు, తర్వాత మళ్ళీ 1952 లో సూచించారు. పాకిస్తాన్ అందుకు సంతోషం తెలిపి, అసంధిలో కాశ్మీర్ మొదలైన అన్ని తగాదాలనూ శాంతియుత మార్గాన, సంప్రతింపులు, లేదా మధ్యవర్తిత్వం, అది ఫలించకపోతే మూడవవ్యక్తి నిర్ణయం ద్వారా పరిష్కరించుకొనే ఏర్పాటు ఉండాలని కోరింది. భారతదేశం ఈసూచనను అంగీకరించలేదు. పాకిస్తాన్‌ను రూపుమాపి అఖండభారత్ ను పునః స్థాపించాలనే వర్గాలు భారతదేశంలో వున్నంతకాలం ఉభయదేశాలసంబంధాలు అభివృద్ధి చెందేది అటువంటి సంధి చేసుకోవటం ద్వారా కాదనీ, తగాదాలను తీర్చుకోవటమూ అట్టి వర్గాలను అదుపులో వుంచటము ద్వారా మాత్రమే సాధ్యమనీ దృఢవిశ్వాసం. ఈ తగాదాలూ, ఈ వర్గాల కార్యకలాపాలే ఉభయదేశాలమధ్య దోషకారణాలను, వైషమ్యాలను రెచ్చగొట్టేవి. ఈ కారణాలను తొలగించకుండా వూరికే రణవిముఖ ఒడంబడిక చేసుకొన్నందువల్ల లాభం ఏమీవుండదు.

నెహ్రూ తమ ప్రసంగంలో కాశ్మీర్‌లో పాకిస్తాన్ పక్షాన బయటనుంచి అదనపు సేనలు సమకూడుతున్న విషయాన్ని వేరే దృక్పథంతో చూడాలని అన్నారు. వారనుకొనే అదనపుసేనలేవో కాకు తెలియదు. అటువంటి సేనలను పాకిస్తానులోకి తీసుకువస్తున్న సంగతి అసలే తెలియదు. మా ఉద్దేశ్యమేమిటంటే కాశ్మీర్ చేరిక విషయం స్వ

సంతకంమీద అప్పులు!
రు. 1,000/-వరకు యివ్వబడును. శీలికగా వాయిదాలమీద చెల్లించవచ్చును. ప్రభుత్వపు వడ్డీ వ్యాపార చట్టం క్రింద లైసెన్సుగలదు. కావ్యసేవకులు వ్రాయండి.
PostBox-1759, Fort, Bombay-1.

టెండరు నోటీసు

జగ్గయ్యపేట పంచాయితీ, కృష్ణాజిల్లా, 1954-55 సంవత్సరమునకు జగ్గయ్యపేట పంచాయితీకి అరువర్బీషు బండ్లు, డ్రైవర్లు, బలిష్ఠమైన ఎద్దులతో సహా అద్దెకు సప్లయి చేయుటకున్నూ మరియు పంచాయితీ స్వంతి పైపు డిజైన్ లేబ్చీషు బండ్లు లాగుటకు రెండు బలిష్ఠమైన ఎద్దులు, యిద్దరు డ్రైవర్లను సప్లయి చేయుటకున్నూ టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండరు యీ పంచాయితీ రెజిస్ట్రేటివ్ ఆఫీసరుగారిచే 16-3-1954 తేదీ సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు కండీషనులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

జగ్గయ్యపేట, తి 2-3-1954 | కె. ఎం. దయానందం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలము నోటీసు

జగ్గయ్యపేట పంచాయితీ(కృష్ణాజిల్లా) 1954-55 సంవత్సరమునకు జగ్గయ్యపేట పంచాయితీ వారి మాంసము మార్కెటు, కటేలా, మూరగాయల మార్కెట్టు, బండ్లి దొడ్లలో రుసుములు వసూలు చేసుటకే హక్కు వేలం పాటలున్నూ, మరియు 1953-54 సంవత్సరములో ప్రోగు చేసిన రబ్బిషు వేలం పాటలున్నూ 16-3-1954 తేదీ సాయంత్రం 4 గంటలకు పంచాయితీ ఆఫీసుపద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే వేలం వేయబడును. గాన పాట పాడదలచినవారు వచ్చి పాడగలరు. పాట కండీషనులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

జగ్గయ్యపేట, తి 2-3-1954. | కె. యం. దయానందం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మిషనరీ
ఇప్పుడే ప్యాకింగునుండి తీసిన "లవ్ లాక్" కాఫీ పొడుము మరలు, క్లార్కు పోలియనుము కెటిల్సు, సరికొత్త సమాచారాల్లో ఇంగ్లీషు టీ పేరు "డిట్ మర్" లాంటివి అమ్మకానికి నిర్దిష్టముగా నున్నవి
E. M. Abdulla & Co, 315/18, China Bazaar Road, Madras-1.

మద్రాసు హ్యాల్ కోసుకోర్టులో
దావా నెం. 9970 of 1953.
వాది, ఎ. యల్. నారాయణ.
ప్రతివాదులు: 1. మద్రాసు ఆర్ బ్రాడక్షన్, మద్రాసు, 2. కనాని పిక్చర్సు, నిడదవోలు.
దావా, రు 600 లకు తేదీ 2-వ జడ్జి గారిచే 17-3-54 న, విచారణ వాయిదా అయివున్నది 2-వ ప్రతివాది హాజరు కానందున, ఆరు రేబండుగనే తీర్పు కాబడును.
టి. సుబ్రహ్మణ్యశర్మ, వాది అడ్వకేటు

టెండరు నోటీసు

ఆంధ్రప్రభుత్వము-ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

"కర్నూలులో "ఎ. బి. సి. డి. ఇ. యఫ్ టైపు" నివాస గృహములకు ఎలెక్ట్రికల్ వసతులు యేర్పాటుచేయుటకు" అని కనబడు పైవ్రాసి, టెండరు నేరు తెలుపుమా పంపగల సీల్డు టెండర్లు దిగువ సంతకము చేసినవారి ఆఫీసులో 18-3-54 న 11 2 గంటల వరకు దాఖలు చేసికొనబడును.

అదే దినము దిగువ సంతకము చేసినవారి ఆఫీసులో న 11 3 గంటలకు అప్పటికి హాజరులోనున్న టెండరర్ల సమక్షమున సకాలములో దాఖలైన టెండర్లు విప్పబడును.

పై టైపులుయిండ్లు కన్నింటికి ఒకే ఒక కంట్రాక్టు యివ్వబడును కాని ప్రతి టైపు యిండ్లకు వేరు వేరుగా టెండర్లు పంపవలెను.

దరఖాస్తుచేసి దిగువ సంతకము చేసినవారి ఆఫీసునుండి టెండర్ షెడ్యూలు కాపీలు పొందవచ్చును అట్టి దరఖాస్తువంట ఒక్కొక్క టైపుయిండ్లకు రు 1-1-0 వంతున ప్రభుత్వపు ఖజానాలో "PW Remittance iii or receipt of account of P. W. D.-Electrical Engineer (Genl) Cum Electrical Inspector Division, Govt. of Andhra." అని శీర్షించిన చలానా జతపర్చవలెను. ఈ సొమ్ము తిరుగబడదు.

ఆఫీసు పనిచేయు దినములలో, ఆఫీసు వేళలలో దిగువ సంతకముదారు ఆఫీసులో డ్రాయింగుల కాపీలు తనిఖీ చేసికొనవచ్చును.

అన్నిపనుల కంట్రాక్టు ఒకరికే యిచ్చేపక్షములో టెండరు మొత్తములో సూటికి యింతతగ్గింపుకు టెండరు అంగీకరించు సదియు టెండరర్లు తెలుపగోరవలసినది.

డిపార్టుమెంటువారి ఫారములో పంపని టెండరు లేక అసంపూర్తిగా పంపబడిన టెండరు లేక నిర్ణీతకాలములోగా పంపని టెండరు నిరాకరింపబడును. యే ఒక్క టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని యే కారణములు తెలుపక నిరాకరించు హక్కు చీఫ్ ఇంజనీరు, ఎలక్ట్రిసిటీవారు రిజర్వు చేసికొనియున్నారు.

(Dr. A. G. KANTAYYA
ఎలక్ట్రికల్ ఇంజనీరు జనరల్ కమ్
ఎలక్ట్రికల్ చీఫ్ ఇన్స్పెక్టర్-జంక్షన్ 19, ఆర్టిలరీ రోడ్ గేట్, సుంగంబాకం
మద్రాసు-6.

జూన్‌లో ఈజిప్టు రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు: జులై 23 న సమావేశం

ధాన్యం రవాణాపై రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరవు

హైకోర్టులో పిటిషన్ దాఖలు

మదరాసు, మార్చి 5: ఆంధ్రప్రభుత్వము జనవరి 30 వ తేదీని అమలు పరచిన ధాన్యరవాణా కంట్రోలు ఉత్తరవువల్ల వర్తకుల స్వేచ్ఛా వ్యాపార హక్కులకు రాజ్యాంగంలోగల పౌర హక్కులకు భంగకరముగా నున్నదని గుంటూరు పశ్చిమగోదావరి జిల్లాల ధాన్యం వర్తకుల తరపున హైకోర్టులో ఆంధ్రప్రభుత్వం ఉత్తరవును అధిక్షేపిస్తూ దాఖలైన కొన్ని రిట్ దరఖాస్తులను న్యా॥ బాలకృష్ణయ్యర్ గారు దాఖలు చేసుకొని రెండు వారాల వ్యవధితో ఆంధ్ర ప్రభుత్వానికి నోటీసు అందజేయుటకు ఉత్తరవు చేశారు.

ఆంధ్రప్రభుత్వంవారి పై ఉత్తరవు మూలముగ పరిహద్దు ప్రాంతాన గల హిందూపూరుకు గుంటూరు పశ్చిమ గోదావరి జిల్లాల వర్తకులు రవాణా చేసిన ధాన్యమును రైల్వే స్టేషనులో పట్టుకోమనిన్నీ, అక్కడి వర్తకులకు యివ్వబడదనిన్నీ ఆనంతపూరు జిల్లాకలెక్టరు చేసిన ఉత్తరవు తమ వ్యాపార స్వేచ్ఛకు ప్రాతిపదిక హక్కులకు భంగమని వర్తకుల దరఖాస్తులో తెలుపబడింది.

బందరు బియ్యం మరవర్తకుల సంఘము న్యాయశాస్త్ర సలహాదారు శ్రీ యన్. భక్తవత్సలంగారి ఇన్‌స్ట్రక్షన్ మీద శ్రీ కే. ఎస్. జయరామయ్యర్ శ్రీ సి. కే. వెంకటనరసింహన్ గార్లు పిటిషనర్ల తరపున వాదించారు.

మతాదాయాల శాఖ ఉత్తరువు

కర్నూలు, మార్చి 5: బందరులోని మతాదాయ ధర్మదాయాల శాఖ డిప్యూటీ కమీషనరు శ్రీ సి. ఎల్. నరప్రసాదరావుగారు ఇప్పుడు నిర్వహిస్తున్న ఉద్యోగ విధులతో పాటు ఆంధ్రప్రభుత్వం మతాదాయ, ధర్మదాయశాఖ కమీషనరు ఉద్యోగవిధులుకూడా నిర్వర్తిస్తారు. ఈ ఉత్తరువులు వెంటనే అమలులోకి వస్తవి. ప్రభుత్వం తిరిగి ఉత్తరువులు ఇచ్చేవరకు అమలులో ఉంటవి.

విప్లవ సంఘ నిర్ణయం ప్రధాని నజీర్

రచనాసంఘ అధ్యక్షుడు ఆలీమెహర్ ప్రకటనలు

కైరో, మార్చి 6: ఈజిప్టులో జూన్, జూలై నెలల్లో ఎప్పుడో స్వతంత్రము, అపరోక్షము అయిన ఎన్నికలు జరుగుతాయి. జులై 23 వ తేదీనాడు ఈ జిప్టు రాజ్యాంగ పరిషత్తు సమావేశమవుతుంది. ఆలోపలే సైనిక శాసనం రద్దయిపోతుంది.

ఈ విషయాలను నేడు ఈ జిప్టు రాజ్యాంగరచనా సంఘం అధ్యక్షుడు ఆలీమెహర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు. ఈ ఎన్నికలు జరిగే రాజ్యాంగ పరిషత్తులో సుమారు డా ఆమధ్యరద్దయిన పార్లమెంటులో ఎంతమంది సభ్యులు వుండేవాళ్లో అంతమంది సభ్యులు వుంటారు. పూర్వం దాంట్లో 319 మంది వుండేవాళ్ళు. ఇప్పుడు ఈ ఎన్నిక అయ్యేదాంట్లో గూడా 319 మందే వుంటారు అని ఆయన చెప్పారు.

ఈయన ఈవివరాలను ఇట్లుప్రకటించడానికి పూర్వమే ప్రధాన మంత్రి కర్నల్ గమాల్ అబ్దుల్ నజీర్ ఈ ఎన్నికలను గురించి, ఈ రాజ్యాంగ పరిషత్తును గురించి ఒక ప్రకటన చేశారు. రాత్రి విప్లవ సంఘం సమావేశమైంది. అధ్యక్షుడు నజీబ్ గూడా ఈ సమావేశానికి హాజరైనారు. ఆలీ మెహర్, సుప్రీంకోర్టు అధ్యక్షుడు డా॥ అబ్దుర్రజాక్ సన్హూరీ గూడా హాజరైనారు. ఈ సమావేశం ప్రధాని నజీర్ ఇంట్లో జరిగింది. ఇందులో ఈ ఎన్నికలను గురించి మాట్లాడినన్నీ, రాజ్యాంగ పరిషత్తు సమావేశాన్నిన్నీ గురించినట్టేనన్నీ నిర్ణయాలు జరిగాయి

ఈ రాజ్యాంగ పరిషత్తే, అవసరమైనప్పుడు పార్లమెంటులాగా గూడా పని చేస్తుంది. ఇది ఏర్పాటయ్యేదాకా విప్లవ సంఘంవారి కొన్నిలే జేశంలో తీసుకొన్న అధికారాలను చలాయిస్తుంది అని ప్రధాని నజీర్ వివరించారు.

విప్లవ సంఘంవారు నేడు ఈ ఒక్క విషయాన్ని గురించే గాక, పత్రికల సెన్సారు మొదలైన విషయాలను గురించి గూడా చర్చించారు. ఈ సెన్సార్‌షిప్‌ను రేపటినుంచి రద్దు చెయ్యాలని, దేశం భిద్రతకు సంబంధించిన విషయాలను గురించి తప్ప తక్కిన అన్ని విషయాలవిషయంలో దీన్ని రద్దుచేసి వేయాలని వీరు నిర్ణయించారు.

రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరిగి, అవి పూర్తి అయ్యేదాకా ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో వుంటుంది రాజ్యాంగ పరిషత్తు జులై 23వ తేదీనాడు ఈజిప్టు విప్లవ ద్వితీయవార్షిక దినం రోజున సమావేశం అవుతుంది.

ప్రస్తుతం ప్రభుత్వం రద్దుచేసిన రాజకీయ పక్షాలన్నీ రద్దయ్యే వుంటాయి. రాజ్యాంగ సభికు ఎన్నికలు కొత్త ఓటర్ల జాబితాను అనుసరించి, కొత్త నియోజక వర్గాల ఏర్పాటుతో జరుగుతుంది. వయోజను లందరికి ఓటింగు హక్కు వుంటుంది.

విప్లవ సంఘం ఈ రాత్రి సమావేశంలో ఈ అన్ని నిర్ణయాలను అధ్యక్షుడు నజీబ్‌తోను, సుప్రీంకోర్టు అధ్యక్షుడు అబ్దుల్ సత్ హేరితోను, రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు ఆలీమెహర్‌తోను చర్చించి చేసి వున్నదని ప్రధాని నజీర్ తెలియజెప్పారు.

ఈ లోపల ప్రభుత్వం నిర్వహణకుగాను అనుసరించ వలసిన పద్ధతిని గురించి త్వరలో ఒక ప్రకటన వెలువడుతుందని, జాతీయశాఖా మంత్రి మేజర్ హాలాసలీం ఒక ప్రకటన చేశారు. ఈ ఎన్నికలు జరిగే ఆరు నెలలూ ఈ లోపల ప్రభుత్వమే ఒక రాజ్యాంగ పరిషత్తును నియమించి, దాని సహాయంతో విప్లవ సంఘం వారే పరిపాలన సాగించే ఏర్పాట్లు జరుగుతున్నట్లు అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

ఈజిప్టులో విప్లవ సంఘంలో కృహాకల్లోలం వచ్చి, పరిస్థితి అంతా తిబ్బిబ్బుగా వున్న సందర్భంలో ఫిబ్రవరి 26 తేదీనాడు సూయజ్ ప్రాంతంలోని బ్రిటిష్ సైన్యాలు యుద్ధానికి సన్నద్ధమై కెయిరోకు 20 మైళ్ల దూరంలోకి వచ్చి వున్నట్లు ఈ అధ్యక్షుడు జనరల్ నజీబ్ నేడు వెల్లడి చేశారు. మనలో భేదాలను వెంటనే సద్దుబాటు చేసుకోకపోయినట్లయితే, ఈ బ్రిటిష్ వాళ్ళు ఆపళంగా దేశాన్నంతా ఆక్రమించుకుని వుండేవాళ్ళు. అందుకే వాళ్ళు అట్లా యుద్ధానికి సన్నద్ధమై బయలుదేరారు అని ఆయన అన్నారు.

అయితే బ్రిటిషు సైనికాధికారి వర్గానికి చెందినవాళ్ళు ఎడారి యుద్ధాల్లో శిక్షణ పొందడానికి మాత్రమే తమ సైన్యాలు అట్లా అందాకా వచ్చాయని, ఈ శిక్షణ ఏర్పాట్లు ఇట్లా అట్లా జరగనున్నట్లు తాము ఈజిప్టు అధికారులకు ముందుగానే తెలియజేసి వున్నామని, అంటున్నారు.

అధ్యక్షుడుగా నజీబ్ అధికారాలు

ఈజిప్టు అధ్యక్షుడుగా నజీబ్ అధికారాలు ఏమిటో ప్రధాన మంత్రి నజీర్ తన విలేఖరితో మాట్లాడుతూ వివరించి వున్నట్లు కొన్ని వార్తలనులా ముందే అనే ఫ్రెంచి పత్రిక ప్రకటించింది. ఈ వార్తలనుబట్టి నజీబుకు ఇప్పుడు విప్లవ సంఘంలో సభ్యత్వం లేదు. ఆయన అధికారాలు పూర్తిగా పరిమితం అయిపోయినాయి. ప్రభుత్వానికి అడిగి నప్పుడు సలహా ఇవ్వడం తప్ప ఆయన చేయవలసిన పని ఇంకోటి లేదు.

విప్లవ సంఘంలో ఏవో భేదాలు వున్నాయన్న ప్రచారాలను ఈ విలేఖరితో మాట్లాడుతూ నజీర్ ఖండించారు. ఏ సభ్యుడికి ఆ సభ్యుడు తిరుగుతో చించి, మాట్లాడవచ్చు. అభిప్రాయ వ్యక్తీకరణాన్ని గూర్చి ఎట్టి నిర్బంధాలు లేవు. అంతేగాని, అభిప్రాయ భేధాలంటూ ఏమీ లేవని ఆయన వివరించారు.

నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని నజీర్ నాయజ్ తిగాదాను గూర్చిన ప్రస్తావన కొంత తెచ్చారు. బ్రిటిష్‌కు ఈ సమాలోచనలు ప్రారంభించాలని వుంటే. మేమూ అందుకు సిద్ధంగానే వున్నాం. బ్రిటిష్ వాంఛిస్తే, మేము పరిశీలించటం అన్నారు. ఇప్పుడు చర్చిల్ మమ్మల్ని, మా ప్రభుత్వాన్ని ఫాసిస్టులని నిందించే వీలులేదు. అని రాజ్యాంగ విషయకమైన విప్లవ సంఘం నిర్ణయాలను ప్రకటిస్తూ ఆయన అన్నారు.

భారత యువకులకు రైఫిల్ శిక్షణ ఏర్పాటు

బెజవాడ రామచంద్రారెడ్డిగారి తీర్మానానికి ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 5: భారత యువకులకు కట్టుబాటు, లక్ష్యకౌశలము, సాహసము, సామర్థ్యము అలవరిచేందుకుగాను రైఫిల్ శిక్షణ ఇవ్వటానికి ఉచితము. ఆచరణయోగ్యము అయినపద్ధతులు పాయాలు వెంటనే కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రజాసభ నేడు ఆమోదించింది.

రామచంద్రారెడ్డిగారు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్రభుత్వం నేషనల్ రైఫిల్ అసోసియేషన్‌కు సహాయం చేయాలనీ, దానికి ఆయుధాలూ, మందు సామగ్రి సరఫరా చేయాలనీ, 1878-వ సంవత్సరపు ఆయుధాలచట్ట నిబంధనలను సడలించాలనీ అన్నారు. రైఫిల్ క్లబ్బులకు కావలసిన ప్రత్యేక ఆయుధాల పైదిగుమతి నిర్బంధాలను సడలించి, సుంకాలను కనీస ప్రమాణానికి తగ్గించాలన్నారు. ఒక కాంగ్రెస్ సభ్యుడు ఆయుధాల పై దిగుమతి సుంకాలు తగ్గించి, ప్రజలు లైసెన్సులు పొందటం సులభం అయేటట్లు సేయాలన్నారు. అకాలీ పక్షనాయకుడొకాయన పాకిస్తాన్ సైనికంగా సన్నద్ధపడుతోందనుకు ఈ తీర్మానాన్ని ఆమోదించాలన్నారు. ఎన్. బి. ఖరే దిగంతాలలో కనిపిస్తున్న ముప్పును పురస్కరించుకొని ప్రజలకు ఆయుధాలను ఉపయోగించటంలో శిక్షణ ఇవ్వాలనీ, ఆయుధాల చట్టాల్ని సవరించాలనీ అన్నారు. ఒక స్వతంత్ర సభ్యుడు ఈ తీర్మానం ప్రజలలో యుద్ధభీతి కలిగించి, సైనిక సమస్త త్వం పెంపొందిస్తుందనీ కనక దీనిని ఉపసంహరించాలన్నారు.

పటేల్ చంద్రశేఖరుల ఈ తీర్మానం ప్రకారం ఇస్తే దేశరక్షణ అంటే ఏమిటో ప్రజలకు బాగా తెలుస్తుందన్నారు.

అయితే, రైఫిల్ శిక్షణ ఇవ్వటానికి ప్రభుత్వం ఏవిధంగా తోడ్పడాలనే విషయమై తీర్మానంలో తెలిపిన వివరాలను తీర్మానంలోనుంచి తొలగించాలని సవరణ సూచించారు. రామచంద్రారెడ్డిగారు ఈ సవరణ వామోదించారు.

హోంమంత్రి కట్టూ చర్చలో కలగచేసుకొంటూ, ప్రభుత్వం ఇప్పటివరకూ అనుసరిస్తున్న విధానానికి తీర్మానంలో కోరినదానికి లేదా ఏమీ లేదన్నారు. రైఫిల్ శిక్షణవల్ల పుంజే ప్రయోజనం ప్రభుత్వానికి బాగా తెలుసునన్నారు. ఈ విషయంలో పాకిస్తాన్ ప్రవర్తితే నే ఇతరులు మనలను విమర్శించే అవకాశం కలిగించిన వారమవుతామనీ. ఇది మామూలు వ్యవహారంగా ఎంచాలనీకూడా అన్నారు.

అనంతరం సర్దార్ హుకంసింగ్ నేషనల్ డిఫెన్సు అకాడెమీనుంచి అభ్యర్థుల ఉపసంహారంగురించి పరిశీలించేందుకు పార్లమెంటరీ కమిటీ నొకదానిని నియమించాలని ఒకతీర్మానం ప్రతిపాదించారు. రక్షణ వ్యవస్థ మంత్రి మహావీర్ త్యాగి కాడెట్లరి క్రూట్ మెంట్ వారి శిక్షణ, కొన్ని సందర్భాలలో వారి ఉపసంహరణ పద్ధతులను పరిశీలించేందుకు హృదయనాథకుంజ్రూ అధ్యక్షతను ఒకకమిటీని వేశామనీ, కనక తీర్మానవ ఉపసంహరించుకోవలసిందనీ కోరారు. దానిపై సింగ్ ఆప్రకారం చేశారు.

ద్వితీయప్రణాళికలో 2 వేల మైళ్ల కొత్త రైలుదార్లు

ప్రజాసభలో రైల్వేమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5: ద్వితీయపంచవర్ష ప్రణాళిక కాలంలో 1500 నుండి 2 వేలమైళ్లవరకు నూతన రైల్వే లైన్ల నిర్మాణం జరుగుతుందని రైల్వే శాఖమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ వేళ ప్రజాసభలో బడ్జెట్ చర్చకు సమాధానమిస్తూ అంచనా వేశారు.

వచ్చే 5 ఏళ్లలో అమలు చేయాల్సిన పథకాల ముసాయిదాలను యిప్పటినుంచి తయారుచేయడమే తన ఉద్దేశ్యమని శాస్త్రిగారు తెలిపారు.

రైల్వేల రవాణా ఛార్జీలపట్ల విషయమై సమూలాగ్రమైన పరిశీలన అవసరములేదనే అభిప్రాయమును శాస్త్రిగారు వెల్లడిస్తూ దేశ ఆర్థికస్థితిని అభివృద్ధిచేయడానికి అవసరమైన సద్దుబాటులు అనగా అవసరమైన సందర్భాలలో ఛార్జీ కొంత హెచ్చించడమూ, మరికొన్నిటి సందర్భంలో ఛార్జి తగ్గించడము వీలవుతుందా అనే విషయం పరిశీలనలో వున్నదన్నారు.

ఈ వేళ ప్రజాసభవారు రైల్వే బడ్జెటుపై తిరిగి చర్చ ప్రారంభించినప్పుడు ప్రయాణీకుల సౌకర్యాలకు బడ్జెటులో యెక్కువ ద్రవ్యం కేటాయించాలని శ్రీ నేవతియా కోరారు,

రైల్వేల పునర్వర్గీకరణం ఫలప్రదమైనది అనే విషయం కనుక్కోడానికి ఒకపార్లమెంటరీ కమిటీనిగాని, స్వతంత్ర కమిషన్నుగా నియమించాలని శ్రీ ఎన్. సి. ఛటర్జీ సూచించారు.

చిత్తరంజన్ ఇంజన్ నిర్మాణ ఫాక్టరీ ఖర్చులను, లెక్కలను తనిఖీచేయడానికి ఒక అనధికార కమిటీని నియమించాలని ప్రా॥ హిరేన్ ముఖర్జీగారు కోరారు.

రైల్వే మంత్రి చర్చకు సమాధానమిస్తూ ఇలా అన్నారు: కొత్తలైన్ల విషయమై పార్లమెంటులోను, ఇతరత్రా చేసిన సూచనలన్నిటిని పరిశీలిస్తాము. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సందర్భమున విచారణలోనికి తీసుకోడానికి ఒక పట్టికను తయారుచేస్తాము, అవసరమైన వస్తుసామగ్రి లభ్యమయ్యే పక్షంలో కొత్తలైన నిర్మాణానికి రెండులైన పాటలు వేయడానికి రైల్వేవారు కృషి చేస్తారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 1500 నుండి 2 వేలమైళ్లవరకు కొత్తలైన నిర్మాణం జరుగుతుంది. రైల్వేల అభివృద్ధికి యెక్కువ ద్రవ్యం కేటాయించవలసి వుంటుంది.

రైల్వేలను విద్యుచ్ఛక్తితో నడిపే పథకాలనుగూడా రైల్వేలు పొగిందవలసివుంటుంది. పట్టణ ప్రాంతాలకు, గ్రామ ప్రాంతాలకుగూడా లాభం కలిగించేటట్లు విద్యుచ్ఛక్తితో నడిచే రైళ్లను విస్తరించవలసివున్నది.

బొత్తిగా లాభసాటికాని లైనులు, బస్సు ప్రయాణం అభివృద్ధిఅయిన మార్గాలుమినహా తిక్కన్న పీకే వేసినలైన్లన్నిటిని పునరుద్ధరిస్తున్నాము.

పంచవర్ష ప్రణాళికలోని మొదటి వాలు గండ్లలో 11 కోట్ల 71 లక్షల రూపాయిల అదనపు ఖర్చుకు ఆర్థిక శాఖమంత్రి అంగీకరించారు. మేము చేపట్టిన పథకాలకు, రైల్వేల అభివృద్ధికిముందు మేము చేపట్టనున్న పథకాలకు కావలసినద్రవ్యాన్ని ఆర్థిక మంత్రి యిస్తారని విశ్వసిస్తున్నాను.

ఇంకా రవాణాధార్లీల విషయంలో మన ఆర్థికాభివృద్ధి దృష్ట్యా పరిశీలించి కొన్ని సర్దుబాటులు చేయడం అనగా ఉద్దేశ్యము. సర్దుబాటులనగా కేవలము హెచ్చించడం మాత్రమే కాదు.

ఇంక ప్రయాణీకుల ఛార్జీల విషయంలో 'ఎయిర్ కండిషను వసతికి' అనగా చల్లగా హాయిగా వుండడానికి యేర్పాటు చేసిన బండ్లకు యెక్కువ ఛార్జీలనూలు చేయడం న్యాయవిరుద్ధం కాదని తలుస్తాను. కాని వైమానికశాఖ మంత్రి అభిప్రాయం నాకు భయం కలిగిస్తున్నది. ఈ ప్రయాణీకులను ఆయన విమానాల లోనికి అకర్షించగోరుతున్నారు.

ఇంకా గృహ నిర్మాణం విషయంలో నిబ్బందికి 5 లక్షల యిళ్ళ కంటే యెక్కువ అవసరం లేదని రైల్వేవారు అంచనా వేశారు. 1953-54 లో 3 లక్షల 20 వేల యిళ్ళ నిర్మాణం పూర్తి అవుతుంది. ఇప్పటి మాదిరిగా యిళ్ళు కట్టితే తక్కిన లక్ష 80 వేల యిళ్లు పదిసంవత్సరాలలో పూర్తి అవుతవి.

ప్రభుత్వంవారు యిటీవల బ్రాడ్ గేజి కోచీలలో చటాలు కొన్నిటిని దిగుమతి చేసుకున్నారు. వీటిని సెలవు 15 కోట్ల పెట్టి హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్టు లిమిటెడ్‌కు సప్లయి చేస్తున్నాము. ఈ వరపను హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్టు కంపెనీ సంవత్సరానికి 180 కోచీలు నిర్మిస్తుంది.

పెరంబూరు ఫాక్టరీ 1955 మధ్యలో నిర్మాణం ప్రారంభించి సంవత్సరానికి 350 బ్రాడ్ గేజ్ కోచీలు నిర్మిస్తుంది.

ఇప్పుడు దిగుమతి అవుతున్న ఇంజనులు, విడిభాగాలూ దేశంలో లభ్యమవుతాయా? వాటిని దేశంలో నిర్మించవలసివుంటుందా? అనే విషయమును విచారించడానికి నియమించే కమిటీలో అనధికార సభ్యులు గూడా వుంటారు.

నాలుగో దండ్లలో చిత్తరంజన్ ఇంజను ఫాక్టరీ తన లక్ష్యమును మించి ఇంజన్లను నిర్మించగలదు. సంవత్సరానికి అది 150 వీలైతే అంతకంటే యెక్కువ ఇంజన్లను ఈ ఫాక్టరీ నిర్మించగలదు.

అవినీతి నిర్మూలన సంఘ విచారణ వ్యాప్తిని విస్తరించే విషయమును పరిశీలిస్తాము.

రైలు కట్టలను బలపరచిన తరువాత సిగ్నలింగ్ ప్రమాణాలను ఆచరణలో పెట్టిన తరువాత మద్రాసు - బొంబాయి, మద్రాసు-ఢిల్లీ రైళ్ళ గరిష్ఠ వేగమును గంటకు 65 మైళ్లకు హెచ్చిస్తాము.

ఆసామువందలి గారో కొండకు రైల్వేలైన్లు వేయడానికి సర్వే పనులు సాగించ రైల్వేవారు సంకల్పిస్తున్నారు.

ఇంక తరువు రిజర్వునిధిలో 1954-55 అంతమున 98 కోట్ల 16 లక్షల రూపాయలు వుంటుంది. ఇది తక్కువని చెప్పడానికి వీలులేదు.

రైల్వేపనివారి కష్టాలు నివారించడానికి నేను కృషి చేస్తున్నాను. పనివారికి యేదైనా కష్టం కలుగుతున్నట్లు తెలియగానే నేను చర్య తీసుకుంటున్నాను. పనివారికి సెలవు, ప్యాసులు యిచ్చే విషయంలో అధికారం వికేంద్రీకరించడానికి చర్యలు తీసుకొనబడినవి. సీనియారిటీ పట్టికలను తయారుచేస్తున్నాము. తాత్కాలికోద్యోగులను స్థిరపరిచే పనులు శీఘ్రంగా సాగుతున్నవి."

తరువాత మంత్రి రైల్వేలైన నిర్మాణంలో అవలంబించే ప్రాధాన్యక్రమమును వివరించారు.

బస్సు డ్రైవరుపై ద్రావకం చల్లిన నేరం

అనుమానంపై ఒకరి అరెస్టు

మార్టేరు, మార్చి 6: ఇటీవల యిక్కడ బస్సు డ్రైవరుపై ద్రావకం చల్లిన నేరం సందర్భంలో, నేరస్థులలో ఒకడని అనుమానించి, పోలీసు వారు షేక్ మీరా అనుమతినిని, నిన్న అరెస్టు చేసి, పెనుగొండ స్టేషనులో రిమాండులో ఉంచారు.

నర్సాపురం డివిజన్ మోటారు కార్మిక యూనియన్ పడిపేస్తున్నవారిలో షేక్ మీరా ముఖ్యులని తెలుస్తున్నది. (స్వ. వి.)

దొండపాడులో దొమ్మీ

గుడివాడ, మార్చి 6: గుడివాడకు సమీపాన గల దొండపాడు గ్రామంలో ఇవాళ ఉదయం రెండు పక్షాల మధ్య జరిగిన దెబ్బలాట ఫలితంగా 18 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి. దెబ్బలాటలో బల్లాలు ఉపయోగించ బడినవట. ఒకరి పరిస్థితి ప్రమాదంగా ఉంది. గాయాలు తగిలిన వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. గుడివాడ తాలూకా సబ్ ఇన్‌స్పెక్టర్ వి. వి. కృష్ణారావుగారు ఈ సమాచారం తెలియగానే తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

విద్యామంత్రి విజయవాడకు పయనం

కర్నూలు, మార్చి 7: విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు నిన్న సాయంకాలం బయలుదేరి విజయవాడకు వెళ్లారు. విజయవాడ, గుంటూరు, చీరాలలో అఖిల భారత చేనేత సప్తాహాలకు ప్రారంభోత్సవం చేసి రాత్రికి వాడరేవు చేరుతారు. అక్కడినుంచి 8 వ తేదీన బయలుదేరి గుంటూరుమీదుగా 9 వ తేదీ ఉదయానికి కర్నూలు చేరుతారు.

వరంగల్లు చిత్రకారుల సమావేశం

వరంగల్, మార్చి 8: వరంగల్లు చిత్రకారుల సమావేశం స్థానిక కాకతీయ కళాసమితి కార్యాలయంలో యన్. మల్లారెడ్డిగారి అధ్యక్షతనిన్న జరిగినది. దాదాపు 20 మంది స్థానిక చిత్రకారులు, బొమ్మలు గ్రాఫర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల చిత్రకారులను సంఘటితపరచి, ఒకనిర్ణీత పద్ధతిన చిత్రకళలను అభివృద్ధిపరచుటకు కనువుగా ఒక కమిటీ ఎన్నుకొనబడింది.

ఈ కమిటీకి మల్లారెడ్డిగారు అధ్యక్షులుగాను, శ్రీమతి అల్లిలి స్వరాజ్యలక్ష్మీదేవి ఉపాధ్యక్షురాలుగాను, పి. జనార్దన్ రావుగారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడినారు. మిగిలిన కార్యవర్గమును పేర్కొనుటకు, సమావేశమును జరుపుచున్న అధ్యక్షులకు అధికారమిస్తూ తీర్మానించారు. (స్వ. వి.)

పెప్సూలో కాంగ్రెస్‌కు అఖండ విజయం

శాసనసభలో వివిధపార్టీల బలాలు

పాటియాలా, మార్చి 5: పెప్సూ ఎసెంబ్లీ ఎన్నికలు ఈ వేళ పూర్తి అయినవి.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీవారు 60 స్థానాలకు అభ్యర్థులను నిలిపారు 37 మంది జయించారు. అన్ని పార్టీలకంటె కాంగ్రెస్ పార్టీ సంఖ్య యెక్కువ మొత్తం 15,92,743 వోట్లలో కాంగ్రెసుపార్టీకి 6,97,127 వోట్లు వచ్చాయి. అనగా 100 కి 43 వంతులు వోట్లు వచ్చాయి. గత ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ సంఖ్య 26 మాత్రమే.

అకాలీపక్షం వామదక్షిణపక్షాలుగా చీలిపోయింది. గత ఎన్నికలలోకంటె వారిబలం యేమీ హెచ్చలేదు. దక్షిణ అకాలీపక్షానికి 10 స్థానాలు, వామ అకాలీపక్షానికి 2 స్థానాలు మాత్రమే చేకూరినవి.

గత ఎన్నికలలోకంటె కమ్యూనిస్టుల స్థితి యిప్పుడు కొంచెం బాగా వున్నట్లు కనిపిస్తున్నది. రద్దయిన ఎసెంబ్లీలో వారికి 8 స్థానాలు మాత్రమే వుండెను. ఇప్పుడు వారికి నాలుగు స్థానాలు లభించాయి. వోట్లు గూడా



డాక్టరు జాలియన్ హక్స్లీ, హక్స్లీపతి మొన్న రేపటి రేడియోవాడు మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారివి కలుసుకొన్నప్పటి చిత్రం.

దేశంలో వ్యాయామ విద్యాభివృద్ధికి సమగ్ర పథకం

త్వరలో డా॥ నాష్ సమర్పణ

సికిందరాబాద్, మార్చి 6: భారతదేశంలో వ్యాయామ విద్యాభివృద్ధికి ఒక సమగ్రపథకాన్ని తాను ప్లానింగు కమిషనుకు సమర్పించబోతున్నట్లు న్యూయార్కు యూనివర్సిటీ వ్యాయామ విద్యాశాఖ అధ్యక్షుడు డా॥ నాష్ నేడిక్కడ వెల్లడించారు. దీని గురించి ఆయన భారతప్రభుత్వ ఆహ్వానంమీద ఇప్పుడు దేశంలో పర్యటిస్తున్నారు.

"దేశంలో వ్యాయామవిద్య, ఆరోగ్యశాస్త్రం, ఆరుబయట వినోద వ్యాపకాలు మొదలైనవాటిని ఏర్పాటు చేయటం, నిర్వహించటం గురించి నేను నివేదికను సమర్పిస్తాను. వాగ్రతి అభివృద్ధికి వ్యాయామవిద్య మూలకందం. ఇప్పటికీ పెద్దల, పిల్లలవిద్యలో అది ప్రాతిపదిక అంశంగానే ఉంటున్నది. నిజానికి వ్యాయామ విద్య అటూ ప్రత్యేకించి లేదనే చెప్పాలి. అది పేధా, ఆధ్యాత్మికవిద్యలలో ఒకభాగమే మనుష్యుడు ఆధ్యాత్మికంగాను, మానసికంగాను, శారీరకంగాను అభివృద్ధిఅయి, ఆ మూడు కోణాలూ సమన్వయమయేటు చూడటమే విద్యయొక్క ప్రయోజనం" అని ఆయన అన్నారు.

పాలకుర్తి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కె. వి. రంగారెడ్డి, డిప్యూటీ మంత్రి యం. యస్. రాజలింగం తరంగల్లు కేంద్ర కార్మిక సంఘంవారి వస్త్రపత్రం స్వీకరించినప్పటి చిత్రం. రంగారెడ్డిగారి కతకలు హర్షధ్వనులు చేసినది సభాధ్యక్షుడు వెలగందుల వైకుంఠంగారు.



అంతర్జాతీయ వనకార కార్యక్రమం క్రింద మద్రాసు రాష్ట్రానికి బహూకరింపబడిన జేమ్ మోటారుబోటు. ఈ నెల 2-వ తేదీవాడు ఈ మోటారుబోటుకు జలప్రవేశోత్సవం జరిగింది.

పొద్దుటూరులో ఇటీవల జరిగిన సాహిత్యసభలో కిరీట బహూకృతి పందిన శ్రీ దుర్భాక రాజశేఖర శతావధానిగారు.

విశాఖపట్టణం 'సంగీత మిత బృందము' వారి యాజమాన్యమున జరిగిన త్యాగరాజోత్సవములో కుమారి కనకదుర్గ (విజయవాడ) భరతనాట్యం.



తల్లీ పిల్లలు

చిత్రకారుడు: ఆర్. కె. దేవాడిగర్

కానుక

చిత్రకారుడు: యల్. యం. బాబు

[ఇటీవల జరిగిన మద్రాసు స్కూల్ ఆఫ్ ఆర్టు సీనియర్ విద్యార్థుల చిత్రకళా ప్రదర్శనంలోని వర్ణచిత్రాలకు బహుమతులు]

క్రీడారంగం

భారత వెయిట్ లిఫ్టింగ్‌లో ఆంధ్ర అగ్రస్థానం

5 భారతరికార్డులు 2 ఆసియారికార్డులు సాధించిన ఘనత

న్యూఢిల్లీ, మార్చి 6: భారతవెయిట్ లిఫ్టింగ్ రంగంలో ఆంధ్రకు గలఅగ్రస్థానం నేడిక్కడ మరొకసారి నిరూపించబడింది. ఆంధ్రప్రతినిధులు కొమినేని ఈశ్వరరావు, దండమూడి రాజగోపాల్ గార్లు నేడు 5 అఖిల భారతరికార్డులను నెలకొల్పారు. అందులో రెండు ఆసియా రికార్డులను కూడా దాటిపోయినవి.



భారతక్రీడోత్సవం వెయిట్ లిఫ్టింగులో 8 భారతరికార్డులనూ, ఆసియా రికార్డును నెలకొల్పిన ఆంధ్రయువకుడు కొమినేనిఈశ్వరరావు.

ఈశ్వరరావు మిడిల్ హెవీ వెయిట్ తరగతిలో ప్రథమ స్థానం సంపాదించాడు. ఆయన ప్రెస్, స్నాచ్, జెర్క్ మూడింటిలో మూడేసి 800 పౌనసు తాడు. ఇది బొంబాయి ప్రతినిధి ఘూలేలో గడ్డ పాపించిన భారతరికార్డుకన్నా 162 పౌన్లు ఎక్కువ. రెండు చేతుల ప్రెస్‌లో ఆయన 250 పౌన్లను ఎత్తి పాత భారతరికార్డుకన్నా 36½ పౌన్లు మించిపోయినాడు. ఈ పాత రికార్డు కూడా ఘూలేదే. స్నాచ్‌లో కూడ ఆయన 250 పౌన్లు ఎత్తి ఎస్. ముఖర్జీ (బెంగాల్) స్థాపించిన పాత రికార్డుకన్నా 4½ పౌన్లు మించాడు.

కిస్ అండ్ జెర్క్‌లో ఆయన 300 పౌన్లను ఎత్తి మద్రాసు ప్రతినిధి ముత్కుండి నెలకొల్పిన భారతరికార్డు 255 పౌన్లను మించిపోయినాడు. ఆ తరువాత, ప్రేక్షకుల కోరగా 320 పౌన్లను జెర్క్ పద్ధతిన ఎత్తి పర్షియా ప్రతినిధి రమాల్ రియా స్థాపించిన ఆసియారికార్డు 310 పౌన్లను మించాడు ఈశ్వరరావు. డిసెంబరులో చెన్నపట్నంలో రాయబారివర్గ గౌరవార్థం వణుకూరులో ఇచ్చిన ప్రదర్శనంలో 280 పౌన్లను ఎత్తి ఆసియారికార్డును నెలకొల్పిన సంగతి పాఠకులకు తెలిసే ఉన్నది.

ఈశ్వరరావు లోగడ హెవీవెయిట్‌లో పోటీచేసి 280 పౌన్ల రికార్డు నెలకొల్పాడు.

స్నాచ్ లిఫ్టింగ్‌లో కూడా ఈశ్వరరావు రెండు నెలకొల్పిన ఆసియా రికార్డు కన్నా 10 పౌన్లు మించాడు.

హెవీవెయిట్ తరగతిలో దండమూడి రాజగోపాల్ మొత్తం 820 పౌన్లను ఎత్తి తనలోగడ నెలకొల్పిన 780 పౌన్ల భారతరికార్డునూ, పర్షియా ప్రతినిధి కుర్షీయా నెలకొల్పిన 775 పౌన్ల ఆసియా రికార్డునూ మించిపోయినాడు. స్నాచ్‌లో ఆయన 260 పౌన్లను ఎత్తి తనే నెలకొల్పిన వాకట భారతరికార్డు కన్నా 10 పౌన్లు మించాడు.

మరొక ఆంధ్రయువకుని ముందడుగు

ఈ తడవ పోటీలలో సుప్రసిద్ధులయిన ఈశ్వరరావు, రాజగోపాల్‌తో కూడ మరొక ఆంధ్రయువకుడు వి. ఎస్. రావుకూడా భారతవెయిట్ లిఫ్టింగ్ రంగం అగ్రశ్రేణిలో ప్రవేశించాడు హెవీవెయిట్ తరగతిలో పోటీ చేసిన వి ఎస్. రావు మొత్తం 580 పౌన్లు ఎత్తి మూడవ స్థానం సంపాదించాడు

ఇతర రికార్డులు

పోటీలలో ఇంకా ఈ కింది అఖిలభారతి రికార్డులు నెలకొల్పబడినవి.

140 మీ॥ హార్డిల్స్-15 సెకండు - లాన్స్‌నాయక్ సర్వన్‌సింగ్ (సర్వీసెస్)-5 వేల మీటర్ నడక-రేగం. 7 ని. 1.2 సె - కిలత్ సింగ్ (ఉత్తర ప్రదేశ్).

స్త్రీల 80 మీ॥ హార్డిల్స్- 12.5 సె. వయొలెట్ పీటర్స్ (బొంబాయి)

100 మీ॥ పరుగు-12.8 సెకండు - మేరీడిసూజా (బొంబాయి).

200 మీ॥ బార ఈత-2 ని 44 సె- ఎస్. బజాజ్ (బొంబాయి)

100 మీటర్ల బటర్ ఫ్లయి ఈత 1 ని. 19.2 సెకండు-ఎస్. జి. లాల్ (బొంబాయి).

400 మీ॥ బారఈత-5 ని. 20 7 సె -ఎస్. బి బాజ్

100 మీ॥ బ్రెస్ట్‌స్ట్రోక్ ఈత-1 ని. 28.1 సె-లాన్స్‌నాయక్ రఘుపత్ సింగ్ (సర్వీసెస్)

4 వేల మీటర్ల సైకిల్ పోటీ (ఇండలి లెవల్ పర్సూట్)-5 ని. 5- సె- బెట్ పీటర్స్ (బొం), మేరీఫ్యూమే (బొం), నీలిమ ఘోష్.

100 మీ॥ పరుగు- మేరీడిసూజా (బొం), సి. ప్రధాన్, ఎ. కచామార్.

స్త్రీల 800 మీ॥ సైకిల్-శ్యామ్‌బల్లా (ఢిల్లీ), సరీనాకూపర్, పతిందర్.

షాట్ పుట్-ఆర్. హర్నబెర్ (బొంబాయి), ఇ. జె డాకిన్ పోర్ట్, డిసుజా.

డిస్కస్ త్రో—డిసుజా (మధ్యభారత్ -92 అ. 10 అం.), పి. ప్రౌడ్ పుట్, కె. కపిల.

400 మీటర్ల బార్ ఈత-డాలీనజీర్ (బొంబాయి), వి. కొల్లే.

ఆటల పోటీలు

వాటర్ పోలో ఫైనల్సులో గతపరు॥ విజేత బొంబాయిని బంగాల్ రికోలుల నేదాలా ఓడించింది (9.6). వాలీబాల్‌లో ప్రస్తుత చాంపియన్ ఢిల్లీను మద్రాసును ఓడించి, ఫైనల్సులో పంజాబ్‌తో పోటీ చేయబోతున్నది స్త్రీల వాలీబాల్ ఫైనల్సులో పంజాబ్, ఢిల్లీతో పోటీ చేసనవి. బాస్కెట్‌బాల్ ఫైనల్సులో కెర్నాల్, ఫైనారితో పోటీచేస్తవి. కెర్నాల్ మద్రాసును ఓడించింది.

సైకిళ్‌పోటీలో చాంపియన్‌షిప్‌ను (కేశోర్ నాహూగాల్ (బ్రాంజీ)ను బొంబాయి ఓడించింది.

డెకథాన్ పోటీలో బొంబాయి ప్రతినిధి ఆర్. ఓ. (బిన్ 5157 పాయింట్లతో మొదటివాడుగా వచ్చాడు.

జగ్గయ్యపేట బాడ్మింటన్ పోటీల ఫలితం

ఫైవ్స్ ఫైనల్‌లో బందరు చిన్నామెమోరియల్ జట్టు విజయం

జగ్గయ్యపేట, మార్చి 7: స్థానిక ఎన్. ఆర్, ఆర్. పోవల్ క్లబ్బు జరిపిన ఆంధ్ర, హైదరాబాదు, మద్రాసు రాష్ట్రాల బాడ్మింటన్ టూర్నమెంటులో ఇవ్వాళ ఫైవ్స్ ఫైనల్ పూర్తిఅయింది. బందరు చిన్నామెమోరియల్ జట్టు ఎ. కె. రావ్ మెమోరియల్ జట్టుపై విజయం సాధించింది. స్కోరు: 16-29,29-20, 10-29, 29.24, 29-11 గెలుపొందిన జట్టులోని ఆటగాండ్లు పేర్నాటి రావు, భావన్నారాయణ, గోపాలం, సుబ్బారావు, ప్రకాశరావు, ఓడిన జట్టులోనివారు - రామమోహనరావు, కరీమ్, భానుమూర్తి, వెంకట్రామయ్య, హనుమంతరావు.

భావన్నారాయణ, రాజారావు ఆటలో చాలా కౌశలం చూపారు. ఈ టూర్నమెంటు ఈ సంవత్సరం ఇవ్వాళిటివరకూ జరిగింది. చేబ్రోలు కృష్ణారావుగారు దీనికి లోటీలను కప్పు ఏర్పాటుచేశారు.

మాయపట్టు కార్మికుల సత్యాగ్రహం

మూరత్ మార్చి 6: మాయపట్టు నూలు దిగుమతులమీద కేంద్ర ప్రభుత్వం విధించబోతున్న ఎక్సయిజు పన్నులను ఉపసంహరించనట్లయితే, అట్టు సిల్కు నేత కార్మికులు సత్యాగ్రహం చేయగలరని మూరత్ సిల్కు మిల్లు కార్మిక సంఘాధ్యక్షుడు ఈ శ్రీరంగాల్ వేదాయ్ నేడిక్కడ ప్రకటించారు.

ఏప్రిల్ 1 నుంచి 60 అట్టుసిల్కు పాకరీలను మూయాలను కుంటున్న యజమానులకు బదులు ఆయన విజ్ఞప్తి చేస్తూ, అట్లా మూసివేస్తే కార్మికులను మాడిపోతారని హెచ్చరించారు.

యుదక్ మోహన్ (ఢిల్లీ) ఫైనల్స్ ఫలితాలు

వివిధ పోటీలలోనూ ఫైనల్సు ఫలితాలు ఇవి:

100 మీటర్ల పరుగు-(1) బి జోసఫ్ (మద్రాసు) (2) గాలియల్ (3) కర్నల్ సింగ్.

110 మీ॥ హార్డిల్స్-పర్వాక్ సింగ్ (సర్వీ), జదురాజ్ సింగ్, సిరిచంద్ రాం.

50 వేల మీటర్ నడక-కలత్ సింగ్ (ఉ. ప్ర.); లాన్స్‌నాయక్ లక్ష్మణ్ సింగ్, ఎల్. ఆర్. చిన్నా.

10 వేల మీ॥ నడక-నాయక్ బుట్టా సింగ్ (సర్వీ) లాన్స్‌నాయక్. పరుదయాళ్ సింగ్, పజ్జారాసింగ్.

150 మీ॥ పరుగు- పిహాయ్ కర్నాల్ సింగ్, హవల్దార్ జబార్ సింగ్, బాబూసింగ్.

హైజంప్- కె చటర్జీ (బెంగాల్ 6అం.2అం), మహేందర్ సింగ్, టి. ఎం. ఎస్. జేవ్.

హాయర్ త్రో- హర్దేవ్ సింగ్ (సర్వీసెస్-147 అ. 1½ అం), కాపర్ రతన్ సింగ్, సోమనాథ్.

4×100 మీ॥ రిలే- సర్వీసెస్, ఢిల్లీ, బొంబాయి.

220 మీ॥ తొలిరౌండులో ఆంధ్ర ప్రతినిధి జి. సత్యనారాయణ రాజు యూడవ వాడుగా వచ్చాడు.

200 మీ॥ బార ఈత- ఎస్. బజాజ్, నాయక్ సుదేశ్వర్, ఎల్. బజాజ్.

స్ప్రింగ్ బోర్డ్ డైవింగ్- కె. పి. థక్కర్ (బొం), అషుద్ దత్, సివయ్ ప్రసాద్.

200 మీ॥ ఇకీత, నాయక్ బాలేశ్వర్ పాండే (సర్వీ), తాన్సా నాయక్ కృష్ణ సావంత్, విశ్వనాథ్ భుగోష్.

100 మీ॥ బటర్ ఫ్లయి ఈత- ఎస్. జి. లాల్, పంచేర్ భాక్ దిల్ బాగ్ సింగ్.

400 మీ॥ బారఈత-ఎస్. బజాజ్ సుదేశ్వర్ రాయ్. 4×100 మీ॥ రిలే ఈత- బొంబాయి, బెంగాల్, సర్వీసెస్. స్త్రీల 80 మీ॥ హార్డిల్స్ వయొలెట్ పీటర్స్ (బొం), మేరీఫ్యూమే (బొం), నీలిమ ఘోష్.

100 మీ॥ పరుగు- మేరీడిసూజా (బొం), పి. ప్రధాన్, ఎ. కచామార్.

స్త్రీల 800 మీ॥ సైకిల్-శ్యామ్‌బల్లా (ఢిల్లీ), సరీనాకూపర్, పతిందర్.

షాట్ పుట్-ఆర్. హర్నబెర్ (బొంబాయి), ఇ. జె డాకిన్ పోర్ట్, డిసుజా.

డిస్కస్ త్రో—డిసుజా (మధ్యభారత్ -92 అ. 10 అం.), పి. ప్రౌడ్ పుట్, కె. కపిల.

400 మీటర్ల బార్ ఈత-డాలీనజీర్ (బొంబాయి), వి. కొల్లే.

ఆటల పోటీలు

వాటర్ పోలో ఫైనల్సులో గతపరు॥ విజేత బొంబాయిని బంగాల్ రికోలుల నేదాలా ఓడించింది (9.6). వాలీబాల్‌లో ప్రస్తుత చాంపియన్ ఢిల్లీను మద్రాసును ఓడించి, ఫైనల్సులో పంజాబ్‌తో పోటీ చేయబోతున్నది స్త్రీల వాలీబాల్ ఫైనల్సులో పంజాబ్, ఢిల్లీతో పోటీ చేసనవి. బాస్కెట్‌బాల్ ఫైనల్సులో కెర్నాల్, ఫైనారితో పోటీచేస్తవి. కెర్నాల్ మద్రాసును ఓడించింది.

సైకిళ్‌పోటీలో చాంపియన్‌షిప్‌ను (కేశోర్ నాహూగాల్ (బ్రాంజీ)ను బొంబాయి ఓడించింది.

డెకథాన్ పోటీలో బొంబాయి ప్రతినిధి ఆర్. ఓ. (బిన్ 5157 పాయింట్లతో మొదటివాడుగా వచ్చాడు.



భారత వెయిట్ లిఫ్టింగులో రెండు భారత రికార్డులనూ ఒక ఆసియా రికార్డునూ నెలకొల్పిన ఆంధ్రస్టేట్ కాప్టెన్ దండమూడిరాజగోపాల్.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras.